ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ మిస్తాయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

- ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు ఆదేశాలు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్



➤ 2వ పేజిలో..

TUESDAY 05TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 48 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 05 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 48 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ద్రవిడ పార్టీల పాలనకు చరమగీతం

- అనూహ్యంగా దూసుకు వచ్చిన విజయ్ పార్టీ
- మ్యాజిక్ ఫిగర్‌కు చేరువగా టివికె
- ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందు చేసిన ఫలితాలు
- తమిళనాడు సిఎం స్టాలిన్ ఘోర పరాజయం
- ఆయన బాటలోనే అత్యధిక మంత్రులు ఓటమి
- పెద్దగా ప్రభావం చూపని బిజెపి నేతలు



చెన్నై,మే4 తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతమయ్యింది. అనూహ్యంగా దూసుకు వచ్చిన నటుడు విజయ్ పార్టీ తమిళనాట జెండా పాతింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ ద్రవిడ పార్టీలను మట్టి కరిపించింది. అధికార డిఎంకెను ఓ కుమ్ము కుమ్మింది. తమిళనాట హిందీ వ్యతిరేకత, దక్షిణాదికి అన్యాయం అంటూ హుంకరించిన సిఎం స్టాలిన్ పార్టీ ఓడడమే గాకుండా స్వయంగా ఆయన కూడా ఓడిపోయారు. తెలంగాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళసై సైతం వరుసగా రెండోసారి ఓటమిదిశలో ఉన్నారు. ఒకప్పటి తన అనుచరుడు, డిఎంకె పార్టీ నేత చేతిలో దారుణంగా ఓటమి చెందారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం విజయం దిశగా ఉన్నారు. మంత్రులు చాలామంది ఇంటి ముఖం పట్టారు. ఇక టీవీకే చీఫ్ విజయ్.. పెరంబూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తాజా సమాచారం ప్రకారం టివికె 108 స్థానాల్లో, 59 స్థానాల్లో డిఎంకె, 44 స్థానాల్లో అన్నాడీఎంకె అభ్యర్థులు లీడింగ్‌లో ఉన్నారు. చెన్నై, చంగల్‌పట్టు, కంచీపురం, తిరువల్లూరులో టివికె విజయ కేతనం ఎగురవేసింది. వాస్తవానికి ఈ ప్రాంతాల్లో ద్రావిడ్ పార్టీల ఆధిపత్యం ఉండేది. సెంట్రల్ తమిళనాడులోనూ టీవీకే మంచి పోటీ ఇచ్చింది. తిరుచిరాపల్లి, తాంజావురు, కరూర్, పెరంబలూరు, అరియాలూరు, నాగపట్టణం, తిరువరూరు, పుదుకొట్టై, మలదుతరై జిల్లాలో టివికె గట్టి పోటీనిచ్చింది. దీంతో దళపతి ఇక కొత్త సిఎంగా కావడం అనివార్యం అయ్యింది. చిన్నా చితక పార్టీలు లేదా అన్నడిఎంకెతో పొత్తు కుదిరితే సరిపోతుంది. మొత్తంగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం ద్వారా ఎన్నికల బరిలోకి దిగిన ఆయన, దశాబ్దాలుగా రాష్ట్రాన్ని ఏలుతున్న ద్రావిడ పార్టీలను విస్మయానికి గురిచేశారు. తాజా ట్రెండ్స్ ప్రకారం, విజయ్ నేతృత్వంలోని టీవీకే ఏకంగా 109 స్థానాల్లో ముందంజలో ఉండి, రాష్ట్రంలో అతిపెద్ద

➤ మిగతా 2వ పేజిలో..



## కేరళలో యూడీఎఫ్ విజయంపై రేవంత్ రెడ్డి అభినందనలు

- అసాధారణ విజయం సాధించిన కాంగ్రెస్ కూటమి
- జాతీయ నేతలకు ప్రత్యేక అభినందనలు
- ప్రజాస్వామ్య విలువలకు ప్రజల మద్దతు స్పష్టం

హైదరాబాద్, మే 04: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి సాధించిన విజయంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, కూటమి సాధించిన విజయం అసాధారణమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలుపుతూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, కేసి వేణుగోపాల్, దీపాదాస్ మున్షీల పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తాను కేరళలో ప్రచారంలో పాల్గొన్న సమయంలో అక్కడి ప్రజలు చూపిన ఆదరణను గుర్తు చేసుకున్న ఆయన, యూడీఎఫ్ మద్దతుదారులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో

➤ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రాలవారీగా విభిన్న తీర్పులు

- దేశ రాజకీయాల్లో కొత్త దిశ
- అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ ప్రభంజనం
- కేరళలో కాంగ్రెస్ దూకుడు.. తమిళనాడులో టీవీకే సంచలనం
- పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ భారీ ఆధిపత్యం



హైదరాబాద్, మే 04: దేశంలోని పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టమవడంతో రాజకీయ పటంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రతి రాష్ట్రంలో ఓటర్లు ఇచ్చిన తీర్పు వేర్వేరు రాజకీయ ధోరణులను ప్రతిబింబిస్తూ, అభివృద్ధి, మార్పు, ప్రత్యామ్నాయాల వైపు ప్రజలు మొగ్గుచూపినట్లు ఫలితాలు తెలియజేస్తున్నాయి. అస్సాం రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 126 స్థానాల్లో ఏకంగా 101 సీట్లు గెలుచుకుని పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ నాయకత్వంపై ప్రజలు మరోసారి విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కేవలం 21 స్థానాలకు పరిమితమవగా, ఇతరులు 4 స్థానాల్లో మాత్రమే గెలుపొందడం గమనార్హం. పుదుచ్చేరిలో కూడా బీజేపీ ఘన విజయాన్ని సాధించింది. మొత్తం 30 స్థానాల్లో 17 సీట్లు గెలుచుకుని స్పష్టమైన

➤ మిగతా 2వ పేజిలో..



## తెలంగాణ అంటేనే కేంద్రానికి కక్ష

### పంటలు కొనకుండా కక్ష సాధింపు : మంత్రి తుమ్మల

తాండూరు/హైదరాబాద్, మే 4 తెలంగాణ రాష్ట్రమంటేనే కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మండిపడ్డారు. సోమవారం వికారాబాద్ జిల్లా తాండూరులో సేంద్రియ ఉత్పత్తుల యాప్‌ను ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే మక్కలను కొనుగోలు చేస్తున్నామని, కేంద్రం మాత్రం రాష్ట్రానికి కనీసం యూరియాను కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, వారు చేయాల్సిన

➤ మిగతా 2వ పేజిలో..

## హజ్ యాత్రికులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్



హైదరాబాద్, మే 04: తెలంగాణ ప్రభుత్వం హజ్ యాత్రికులకు గుడ్ న్యూస్ తెలిపింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో హజ్ యాత్ర ఖర్చులు భారీగా పెరిగాయి. ఈ అదనపు భారాన్ని పేద ముస్లిం సోదరులపై పడకుండా, ఆ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి

➤ మిగతా 2వ పేజిలో..

## ఉడికిస్తున్న ఎండలు!

- కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 45.9 డిగ్రీలు
- పలు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు
- వడదెబ్బతో వివిధ ప్రాంతాల్లో నలుగురి మృతి

హైదరాబాద్, మే 04: భానుడు ఉగ్ర రూపం దాల్చుతున్నాడు. రోజురోజుకు ఎండల తీవ్రత అధికమవుతోంది. వడగాలులు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ చాలా జిల్లాల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. సోమవారం కామారెడ్డి జిల్లా బిచ్కుందలో అత్యధికంగా 45.9 డిగ్రీల గరిష్ఠ

➤ మిగతా 2వ పేజిలో..

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- కొనుగోళ్లు లేక అన్నదాతల ఆగమాగం
- సదాశివపేటలో రైతులను పరామర్శించిన కెటిఆర్

సంగారెడ్డి,మే4 కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు

➤ మిగతా 2వ పేజిలో..

## బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి

- ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు
- భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు
- భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు
- గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం
- అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం
- తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా
- బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సవంలో మోడీ



➤ మిగతా 2వ పేజిలో..

## ద్రవిడ పార్టీల పాలనకు చరమగీతం

పార్టీగా అవతరించే దిశగా దూసుకుపోతోంది. సినిమా స్టార్‌లు రాజకీయాల్లో రాణించలేరన్న అపవాదును చెరిపివేస్తూ, విజయ్ తన సినీ పాపులారిటీని ఓట్లుగా మార్చుకోవడంలో సఫలమయ్యారు. తద్వారా దివంగత నేతలు ఎన్టీ రామారావు, ఎంజీ రామచంద్రన్, జయలలిత వంటి దిగ్గజాల సరసన ఆయన నిలిచారు. 1977 తర్వాత తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకే కాకుండా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయడం ఇదే తొలిసారి.పార్టీ అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ.. 'ఇది కుటుంబ రాజకీయాలకు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు. ఎవరి మద్దతు లేకుండానే మేము సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం' అని ధీమా వ్యక్తం చేశారు. విజయ్ నివాసం వద్ద ఆయన కుటుంబ సభ్యులు పార్టీ గుర్తు అయిన 'విజిల్' సాంగ్‌తో సంబరాలు చేసుకున్నారు. మెజారిటీ మార్కు 118కి టీవీకే చేరువలో ఉంది. చిన్న పార్టీల మద్దతుతో లేదా స్వతంత్రంగా విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ, జెండాలు ఊపుతూ పండుగ చేసుకున్నారు. ఇకపోతే ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఓడిపోయారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన..టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. కొళత్తూరు నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన సీఎం ఈ ఎన్నికల్లో విజయం సాధించలేక పోయారు. 1996 తర్వాత స్టాలిన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ టీవీకే గెలుపు దిశగా దూసుకుపోతోంది. స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం ఆధిక్యంలో కొనసాగుతున్నారు. వీఎస్ బాబుకు 82 వేల పైచిలుకు ఓట్లు రాగా, స్టాలిన్‌కు దాదాపు 73 వేల ఓట్లు పోలయ్యాయి. అన్నాడీఎమ్‌కేకు చెందిన సంతానకృష్ణన్ దాదాపు 14 వేల ఓట్లతో మూడవ స్థానానికి పరిమితమయ్యారు. 1996 తరువాత డీఎమ్‌కే అధినేతకు ఓటమి ఎదురు కావడం ఇదే తొలిసారి. వీఎస్ బాబు గతంలో డీఎమ్‌కే, ఏఐఏడీఎమ్‌కే పార్టీల్లో సేవలందించారు. 2006-11 మధ్య పురసవల్కం ఎమ్మెల్యేగా పనిచేశారు. 2011 వరకూ డీఎమ్‌కే ఉత్తర చెన్నై డిస్ట్రిక్ట్ సెక్రటరీగా కూడా ఉన్నారు. 2011 నాటి ఎన్నికల్లో కొళత్తూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా కూడా ఉన్నారు. ఆ ఎన్నికల్లో సీఎం స్టాలిన్‌కు మెజారిటీ తగ్గడంతో విమర్శల పాలయ్యారు. అనంతరం అన్నాడీఎమ్‌కేలో చేరారు. ఈ ఏడాది నటుడు విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీలో చేరారు. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో అడుగుపెట్టిన విజయ్ సారథ్యంలోని టీవీకే విజయపథంలోకి దూసుకెళ్తోంది. అయితే మెజారిటీకి 118 సీట్లు అవసరమవుతాయి. మెజారిటీ తగ్గిన పక్షంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఏయే పార్టీలతో సంప్రదింపులు జరిపే అవకాశం ఉందనే దానిపై తాజాగా సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఎన్నికల ఫలితాల అనంతరం అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకునేది లేదని టీవీకే ఇంతకుముందే ప్రకటించింది. అయితే టీవీకే మెజారిటీకి అతి దగ్గరలో ఆగిపోయిన పక్షంలో ఆ పార్టీ మద్దతు తీసుకునే అవకాశాలను తోసిపుచ్చలేమని అంటున్నారు. కాగా, సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలెయెన్స్‌లో భాగంగా డీఎంకేతో కాంగ్రెస్, సీపీఎం పొత్తు పెట్టుకున్నాయి. ట్రెండ్స్ ప్రకారం కాంగ్రెస్ 5 స్థానాల్లో, సీపీఐ రెండు స్థానాల్లో, సీపీఎం ఒక స్థానంలో గెలుపునకు చేరువలో ఉన్నాయి. డీఎంకేతో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్నప్పటికీ ఆ పార్టీలోని కొందరు టీవీకే పట్ల సానుకూలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని కాంగ్రెస్‌లోని ఒక వర్గం మొదట్నించీ పట్టుపడుతోంది. అయితే చివరి నిమిషంలో డీఎంకేతోనే కలిసి పోటీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తీసుకునే అవకాశాలు బలంగా ఉన్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా ప్రభుత్వం ఏర్పాటులో భాగంగా టీవీకే ఇటు కాంగ్రెస్‌తో పాటు ఐయూఎంఎల్, డీఎండీకే, లెఫ్ట్ పార్టీల సాయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. డాక్టర్ అన్బుమణి రామదాస్ సారథ్యంలోని పీఎంకే మద్దతును కూడా టీవీకే కూడగట్టవచ్చని చెబుతున్నారు. ఏదిఏమైనా పూర్తి ఫలితాలు వెలువడిన తర్వాతే టీఎంకే వ్యూహరచన ఉంటుందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.

## అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

- **ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు ఆదేశాలు**
- **అధికారులతో మంత్రి ఉత్తమ్ వీడోయో కాన్ఫరెన్స్**

హైదరాబాద్,మే4 అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.2001.96 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. రానున్న 3 నుంచి 4 రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశం ఉంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈదురుగాలులు, వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున నల్గొండ, నిజామాబాద్ జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి. వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైనన్ని తార్పాలిన్లు (పాలీథిన్ కవర్లు) సిద్ధంగా ఉంచాలి. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేలా అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి' అని అన్నారు.

## రాష్ట్రాలవారీగా విభిన్న తీర్పులు

మెజారిటీ దిశగా అడుగులు వేసింది. అభివృద్ధి, స్థిరత్వం అంశాలపై ప్రజలు మద్దతు ఇవ్వడం ఈ ఫలితాల్లో కనిపిస్తోంది.కేరళలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 140 స్థానాల్లో 98 సీట్లు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. ఎల్డీఎఫ్ కూటమి 35 స్థానాలకు పరిమితమవగా, బీజేపీ 3 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ప్రజలు మార్పు కోరుకుంటూ కాంగ్రెస్ వైపు మొగ్గుచూపినట్లు స్పష్టమైంది.

తమిళనాడులో తమిళగ వెట్రి కళగం పార్టీ సంచలన విజయాన్ని నమోదు చేసింది. పార్టీ అధినేత విజయ్ నాయకత్వంలో టీవీకే 234 స్థానాల్లో 110 సీట్లు గెలుచుకుని కొత్త రాజకీయ శక్తిగా ఎదిగింది. అన్నా డీఎంకే 53 స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది.

పశ్చిమ బెంగాల్లో బీజేపీ ఘన విజయం సాధించి 294లో 200 స్థానాలు గెలుచుకుంది. తృణమూల్ కాంగ్రెస్ 87 స్థానాలకు పరిమితమవగా, కాంగ్రెస్ కేవలం 2 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.

ఈ ఫలితాలు దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు సంకేతాలుగా నిలుస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో అధికార పార్టీలపై విశ్వాసం కొనసాగగా, మరికొన్ని చోట్ల ప్రజలు స్పష్టమైన మార్పును కోరుకున్నారు. మొత్తం మీద, అభివృద్ధి, పారదర్శక పాలన, బలమైన నాయకత్వం వైపు ఓటర్లు మొగ్గుచూపినట్లు ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

## బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి

న్యూఢిల్లీ,మే4 ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారని అన్నారు. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. అని ప్రధాని అన్నారు. నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. 'మోదీ మోదీ' నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది. దేశంలో 20కిపైగా రాష్ట్రాల్లో భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయి. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకూ నెగ్గాం. గంగానది ఆశీర్వాదం వల్లే ఈ విజయాలు దక్కాయి. బ్రహ్మపుత్ర ఆశీర్వాదం వల్ల అస్సాంలోనూ హ్యాట్రిక్ సాధించాం. పుదుచ్చేరిలో 2021లో ఇచ్చిన హామీలను మేం నెరవేర్చాం. బెంగాల్‌లో గెలుపుతో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుంది. ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవని ప్రకటించారు. సుపరిపాలన అందించినందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు. తమ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే భాజపా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టాక ఆయన మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు. అభ్యుదయ బెంగాల్ కోసం ఆయన కలలుగన్నారని, అది ఇన్నేళ్ల తర్వాత వాస్తవరూపం దాల్చిందని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇచ్చారని చెప్పారు. బెంగాల్‌లో మార్పుకోరుతూ పవనాలు బలంగా వీచాయని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే సుపరిపాలన అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని ప్రశంసించారు. స్సాంలో బీజేపీ-ఎన్డీయేను ప్రజలు మరోసారి ఆశీర్వదించారని, అభివృద్ధికి ప్రజలు బాసటగా నిలిచారని ప్రధాని

కొనియాడారు. తిరుగులేని తీర్పునిచ్చిన అస్సాం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వోతో ముఖాభివృద్ధికి భరోసాగా ఉంటామన్నారు. దశాబ్దాలుగా పార్టీ, కూటమి ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషి చేసిన బీజేపీ-ఎన్డీయే కార్యకర్తలను అభినందించారు. ముఖ్యమంత్రి ఎన్.రామస్వామి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం టాక్ రికార్డు, సుపరిపాలనకు మరోసారి పట్టం కట్టిన పుదుచ్చేరి ప్రజలకు మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలకు అభినందనలు చెప్పారు. కేరళలో విజయం సాధించిన యూడీఎఫ్‌కు ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు. బీజేపీ-ఎన్డీయేకు ఓటు వేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కేరళ ప్రగతి కోసం, వికసిత కేరళం విజన్ సాకారం కోసం తాము పనిచేస్తామని చెప్పారు. కేరళం ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. తమిళనాడులో మంచి ఫలితాలు సాధించిన విజయ్ టీవీకేను ప్రధాని అభినందించారు. ఎన్డీయేకు మద్దతుగా ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసమస్యలు, వారి జీవనప్రమాణాల మెరుగుదలకు తాము ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. తమిళనాడు ప్రగతి, ప్రజాక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి తదితరులు పాల్గొన్నారు.

## కేరళలో యూడీఎఫ్ విజయంపై రేవంత్ రెడ్డి అభినందనలు

ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి బలంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

ఈ రెండు రాష్ట్రాలు అభివృద్ధిని విశ్వసిస్తాయని, ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించడంతో కొత్త భవిష్యత్తుకు నాంది పలికారని అన్నారు. ఇదే విషయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఈ విజయం ప్రజాస్వామ్య విలువలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు. యూడీఎఫ్‌కు కేరళ ప్రజలు ఇచ్చిన మద్దతు ఆనందదాయకమని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ కూడా స్పందిస్తూ ప్రజలు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందించాలనే సంకల్పానికి ఈ విజయం బలాన్నిచ్చిందని అభిప్రాయపడ్డారు.

### తెలంగాణ అంటేనే కేంద్రానికి కక్ష

పనులు వదిలేసి రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు పండించిన పంటను పూర్తిస్థాయి మద్దతు ధరతో కేంద్రం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నాఫెడ్ ద్వారా పప్పు ధాన్యాలు కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రానికి ఉన్నా.. నిబంధనల పేరుతో 25శాతం మాత్రమే తీసుకుంటోందని విమర్శించారు. మొక్కజొన్న, జొన్న పంటలను మద్దతు ధర పథకంలో చేర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ నోడల్ ఏజెన్సీల ద్వారా ఈ పంటలను కొనుగోలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆయనకు ఓ లేఖ రాశారు.

## హజ్ యాత్రికులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

మాట్లాడుతూ 'హజ్ యాత్రికులకు అదనంగా అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 7 వేల మంది హజ్ యాత్రికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ముస్లిం యాత్రికులకు ఈ నిర్ణయం ఎంతో ఉపశమనాన్ని ఇస్తుంది. ముస్లిం సోదరులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రంలోని హజ్ యాత్రికులు, మైనారిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్



భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు. సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా గోస పుచ్చుకుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులకు సమయానికి రైతుబంధు వేసిన చరిత్ర కేసీఆర్‌ది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా అన్నదాతలను వేధిస్తోందని అన్నారు. ఆంక్షలు లేకుండా పంటలు కొన్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరి, జొన్నలు, శనగ పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ కదం తొక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే వారం రోజుల పాటు కొనుగోలు కేంద్రాలను పరిశీలిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా కొనుగోలు కేంద్రాల వద్ద నిరసన తెలియజేయాలన్నారు. తహశీల్దార్, ఆర్డీవోలకు వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీద్దామని అన్నారు.

## ఉడికిస్తున్న ఎండలు!

ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా పిట్లంలో 45.8, గాంధారి 45.7, బాన్సువాడ 45.6, బీర్కూర్‌లో 45.5 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లోని పలు చోట్ల 45 డిగ్రీలకుపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 42-43 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఎండల ప్రభావంతో ఉద యం పూట బస్సుల్లో ప్రయాణాలు సాగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. వేసవి సెలవులు, శు భకార్యాల నేపథ్యంలో హైదరాబాద్ నుంచి జిల్లాలకు ఆర్టీసీ బస్సుల్లో వెళ్తున్న వారి సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయింది. జేబీఎస్ నుంచి సాధారణ రోజుల్లో 70-80 వేల మంది ప్రయాణాలు సాగిస్తే వారం రోజులుగా వీరి సంఖ్య లక్షకు చేరింది. రద్దీకి తగినట్లు జిల్లాలకు ఆర్టీసీ బస్సులు పెంచకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక రాష్ట్రంలో వడదెబ్బతో సోమవారం నలుగురు మృతి చెందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో కొంచాడ శ్రీనివాసరావు (70), భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన రైతు తిప్పని సారయ్య (60), వనపర్తి జిల్లా వీపనగండ్లకు చెందిన పశువుల కాపరి బొడ్డుపల్లి మురళి (45) ఎండల తీవ్రతతో అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ మరణించారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన పురోహితుడు బండవరం ప్రశాంత్ (30)కు వడదెబ్బ తగలగా.. ఆస్పత్రికి తరలిస్తుండగానే మృతి చెందాడు.

## తమిళనాట విజయ్ పార్టీ విజయం ఖాయం

- **ఏడాది క్రితమే జోస్యం చెప్పిన ప్రశాంత్ కిషోర్**
- **ఆనాటి వీడియో సోషల్ మీడియాలో వైరల్**

న్యూఢిల్లీ,మే4 తమిళనాడులో విజయ్ టీవీకే 98 నుంచి 120 సీట్లు గెలుస్తుందని గత ఏడాది మార్చిలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ముందే జోస్యం చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ తాజాగా సునామీ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన గెలుపు ఖాయమని ఏడాది క్రితమే ప్రశాంత్ కిషోర్ చెప్పిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 'ఈ వీడియో దాచి పెట్టుకోండి. ఫలితాల తరువాత ప్లే చేయండి' అని ఆ వీడియోలో ప్రశాంత్ కిషోర్ సవాలు విసిరారు.ప్రశాంత్ కిషోర్ గత ఏడాది మార్చిలో తంతి టీవీ కి ఇంటర్వ్యూ ఇచ్చారు. టీవీకే ఆవిర్భావం జరిగి అప్పటికి ఏడాది అయింది. తమిళ సూపర్‌స్టార్, టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ విజయావకాశాలపై అడిగిన ప్రశ్నకు ప్రశాంత్ కిషోర్ సూటిగా సమాధానమిచ్చారు. విజయ్ ఒంటరిగా ఎన్నికల బరిలోకి వెళ్లాలని పట్టుదలగా ఉన్నారని, అందులో మార్పు ఉంటుందని తాను అనుకోనని చెప్పారు. ఒంటిరిగా ఎన్నికల్లోకి వెళ్తే తమిళనాడులో ఆయన విజయం సాధిస్తారని అన్నారు. విజయానికి అవసరమైన 118 సీట్ల కంటే ఎక్కువే సాధిస్తారని పేర్కొన్నారు. 'ఈ వీడియోను దాచిపెట్టుకోండి... ఫలితాల తరువాత ప్లే చేయండి' అని కూడా ఆయన ధంకా బజాయించారు. ప్రశాంత్ కిషోర్ 'ఐ-ప్యాక్' పొలిటికల్ స్ట్రాటజీ సంస్థ తమిళనాడులో టీవీకేతో కలిసి పనిచేసిందనే వార్తలు కూడా వచ్చాయి.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రామచందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మందకృష్ణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ను ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సోమవారం ఉదయం ఎన్టిపిసి రామగుండం విఐపి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల బొకే అందజేశారు, దేశవ్యాప్తంగా ఎస్సీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ కమిషన్ ఆధ్వర్యంలో చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల దళితులపై జరుగుతున్న దాడుల విషయంలో చర్చించారు.

## మంథని జేఎన్టీయూ లో ఎప్సెట్ పరీక్ష ప్రారంభం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 04 అక్షరం న్యూస్:

తెలంగాణ ఎప్సెట్ పరీక్ష సోమవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైంది. మొదటి రోజు అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు చెందిన విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.మొదటి సెషన్‌లో 80 మందికి 73 మంది, మధ్యాహ్నం సెషన్‌లో 80 మందికి 67 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.పరీక్షల నిర్వహణను మెకానికల్ విభాగ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రామగిరి ఎస్ఐ టి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పెద్దపల్లి జిల్లాలో ఉపసర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం

- ప్రధాన కార్యదర్శిగా కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 04 అక్షరం న్యూస్:

జిల్లాలోని ఉపసర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పెద్దపెల్లి జిల్లాలోని ర్ .ర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్‌లు పాల్గొని, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికపై స్పందించిన శ్రీకాంత్ ముదిరాజ్ తనను ఈ పదవికి ఎన్నుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు కి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కి, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపు కి, రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన ఎన్నికకు సహకరించిన రామగిరి మండల ఉపసర్పంచ్‌లందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తన రాజాపూర్ గ్రామ ప్రజలు, వార్డు సభ్యుల బృందం అందించిన మద్దతుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.భవిష్యత్తులో ప్రజల ఆశీస్సులు, సహకారంతో మరింత సేవ చేయడానికి కట్టుబడి ఉంటానని శ్రీకాంత్ ముదిరాజ్ తెలిపారు.

## ఎన్టిపిసి అధికారుల ఫెడరేషన్ 37వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 37వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం రామగుండంలోని దిశా భవనంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్‌తో ప్రారంభమైంది. రామగుండం అధికారుల సంఘం అధ్యక్షుడు మహేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి నితీష్ కుమార్, నియర్ కార్యవర్గ సభ్యులు కలిసి కేక్ కట్ చేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమం ప్రారంభం నుంచే ఐక్యత, ఉత్సాహం స్పష్టంగా కనిపించింది.ఈ వేడుకల ముఖ్య అతిథులుగా ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ రాజేంద్ర జాట్, చైర్మన్ కుమార్ దేవాశిష్ హాజరయ్యారు. కార్యక్రమంలో సంస్థ అభివృద్ధి, నాయకత్వం, సభ్యుల ఐక్యత వంటి అంశాలను ప్రాధాన్యంగా చర్చించనున్నారు."స్టే కనెక్టెడ్ -- స్టే యునైటెడ్" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సంస్థ ఐక్యతను మరింత బలపరచడమే లక్ష్యంగా కొనసాగుతోంది.

### గురుకుల పాఠశాల కళాశాలలో,వసతి గృహాల్లో

# కాంట్రాక్ట్ వ్యవస్థలో జి.వో.17 రద్దు చేయ్యాలి...

- అయా సంస్థల్లో ఔత్సాహిక యస్సీ యస్టీ కాంట్రాక్టర్లకు రాకుండా చేస్తున్న...
- కుట్రలను విరమించాకోవాలి అని భీమ్ వారియర్స్ డిమాండ్...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 /వైరా (అక్షరం న్యూస్)

వచ్చే 2026- 27 విద్యా సంవత్సరం ఎస్సీ ఎస్టీ బీసీ, జనరల్ గురుకులాల్లో, వసతి గృహాల్లో యస్సి యస్టీ కాంట్రాక్టర్లను అన్యాయం చేసే కాంట్రాక్ట్ వ్యవస్థలో జీవో నెంబర్ 17 రద్దు చేయాలని భీమ్ వారియర్స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఖమ్మం జిల్లాలో ఎస్సీ ఎస్టీ,బిసి గురుకులల్లో ,వసతి గృహాల్లో విద్యార్థులకు, సిబ్బందికి అందుబాటులో తమ పిల్లలుగా భావించి బిల్లులు సరైనా టైంకి రాకపోయినా, అనేక నష్టాలు వస్తున్న గతంలో కాంట్రాక్టర్లు తమానుకుని సర్వీస్ ఇవ్వడం జరిగినది...పేద వర్గాల విద్యార్థులకు అన్యాయం చేస్తూ సంపన్న వర్గాల కాంట్రాక్టర్లకు న్యాయం చేయ విధంగా ప్రాజెక్టు మోనిటరింగ్ యూనిట్(పిఎం ఏ) అనే పేరుతో జీవోను తీసుకొచ్చి విద్యార్థులపై ఒక కంట్రవర్శితంగా బలవంతంగా ఎస్సీ ఎస్టీ కాంట్రాక్టర్లను ఈ వ్యవస్థలకు దూరం చేసే విధంగా కుట్రలు చేస్తున్న పరిస్థితి ఈరోజు రాష్ట్ర స్థాయి టెండర్ల లో జరిగినది.ఈ విధంగా ఖమ్మం జిల్లాలో డిపిసి తో సంబంధం లేకుండా ఒక సిండికేట్ కాంటాక్ట్ వ్యవస్థని సృష్టించే విధంగా కుట్రలు జరుగుతున్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోని జీవో నెంబర్ 17 రద్దుచేసి పాత టెండర్ విధానంలోకి వెళ్ళాలని భీమ్ వారియర్స్ తరపున డిమాండ్ చేస్తూ ఉన్నారు.లేనిపక్షం నుండి దశలవారీగా వివిధ రకాల జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు తెలియజేస్తూ అన్ని వర్గాలను కలుపుకొని పెద్ద ఎత్తున వ్యక్తం చేయడానికి కార్యాచరణ కూడా చేపడతామని ప్రభుత్ ప్రభుత్వాన్ని కుట్రలు చేసే అధికారులను హెచ్చరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భీమ్ వారియర్స్ అధ్యక్షులు ఉదయ్ వారియర్, ఉపాధ్యక్షులు వెంకటేష్, జిల్లా నాయకులు కొట శ్రీకాంత్ వర్మ,సురేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# కార్మిక క్షేత్రంలో కార్మికోద్యమాలు బలోపేతం చేయండి

- ఏఐటీయూసీ రామగుండం నగర మూడో మహాసభలో సిపిఐ-ఏఐటియుసి జిల్లా కార్యదర్శులు తాండ్ర సదానందం,కడారి సునీల్ పిలుపు




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి మూడో మహాసభలు ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఎర్ర తోరణాలతో పండుగ వాతావరణంలో జరిగింది. మహాసభ కు ముందుగా ఏఐటీయూసీ సినియర్ నాయకులు అబ్దుల్ కరీం జెండా ఆవిష్కరణ చేసారు.అమర వీరులకు సంతాపం శనిగరపు చంద్ర శేఖర్ ప్రవేశపెట్టినారు.మౌనం పాటించారు. మహాసభలకు అబ్దుల్ కరీం అధ్యక్షత వహించగా, శనిగరపు చంద్ర శేఖర్ కార్యదర్శి నివేదికా ప్రవేశపెట్టిన అనంతరం సభలో మన ముఖ్య అతిథులుగా సిపిఐ- ఏఐటీయూసీ జిల్లా జిల్లా కార్యదర్శులు తాండ్ర సదానందం, కడారి సునీల్, కార్పొరేటర్ మార్కాపూరి సూర్య పాల్గొని ప్రసంగిస్తూ కార్మిక క్షేత్రంలో కార్మికోద్యమాలు బలోపేతం చేయాలని కార్మిక వర్గానికి వారు పిలుపునిచ్చారు. ఇది పారిశ్రామిక ప్రాంతం ఈ కార్మిక క్షేత్రంలో ఉన్న సంఘటిత కార్మికులు తమ హక్కుల కోసం ఏఐటీయూసీ జెండా అండగా ఉంటుందని పోరాటాలు చేసి తమ హక్కుల కోసం ఉద్యమాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 24న సుల్తానాబాద్ లో జరిగే ఏఐటీయూసీ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్రంలో బి జె పి మోడీ ప్రభుత్వం అతి క్రూరంగా కార్మిక వర్గాన్ని బజారున పడేసే విదంగా పెట్టుబడి దారులైన ఆదాని, అంబానిలు మరింత సంపన్నులు అయ్యేందుకు 44 కార్మిక చట్టాలను తొలగిస్తామనే ఆలోచనను విరమించుకోవాలని నరేంద్ర మోడీ ఖబర్దార్ కార్మికుల అగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ మహాసభ కార్యక్రమంలో ఏఐటీయూసీ రామగుండం నగర సమితి నాయకులు అబ్దుల్ కరీం,శనిగరపు తిరుమల -చంద్రశేఖర్, యేర్రల లేనిన్ రెడపాక లక్ష్మన్, నాంసాని శంకర్, వైనాల రవి, కలికోట సతీష్ కుమార్, ఓదెల రమేష్,పులిపాక విజయలక్ష్మి శేఖర్ భోగే వందన పిట్టల అమూల్య పాకాలపాటి నాగమణి శేఖర్ బుర్ర సాయి చరణ్ సకటం రమ్యశ్రీ దాసం సుబ్బరాజు తణుకు సత్యనారాయణ రేణిగుంట్ల పోశం కాంపల్లి రాజయ్య కాసిపేట రాజేశ్వరి జులా లక్ష్మి షేక్ మసూద్ బాల్ రాజ్ ఐలక్క తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయం -- పంటల వైవిధ్యమే భవిష్యత్

- మండలం లోని రైతులకు నిపుణుల మార్గదర్శనం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 04 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక రైతు వారం' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన రంగ



నిపుణులు రైతులకు పలు కీలక సూచనలు చేశారు.ఉద్యానవన పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ, రైతులు వరి పంటతో పాటు ఆయిల్ పామ్ మరియు ఉద్యానవన పంటలైన బంతి, గులాబీ వంటి పంటలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం ఆయిల్ పామ్‌కు టన్నుకు సుమారు రూ.23,000 వరకు ధర లభిస్తున్నదని పేర్కొన్నారు. పంటల వైవిధ్యం వైపు రైతులు ముందుకు రావాలని సూచించారు.మంథని సహాయ వ్యవసాయ సంచాలకురాలు అంజని మాట్లాడుతూ, రైతులు ఆరోగ్యంగా ఉండేందుకు కొంత విస్తీర్ణంలో సేంద్రియ వ్యవసాయం చేయాలని సూచించారు. సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలిపారు. జీవామృతం, ఘనజీవామృతం వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మాట్లాడుతూ, మట్టి నమూనాల ఆధారంగా ఎరువులు వినియోగిస్తే ఖర్చు తగ్గడమే కాకుండా దిగుబడి పెరుగుతుందని వివరించారు. మట్టి నమూనా సేకరణ విధానం, నానో ఎరువులు (నానో యూరియా, నానో పొటాష్) వినియోగంపై రైతులకు వివరించారు. వానాకాలంలో సాగు చేయాల్సిన సన్నపు వరివంగడాలపై కూడా అవగాహన కల్పించారు.

రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ గారు, కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద గారు మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమని పేర్కొన్నారు. ఐదు గ్రామాల సర్పంచులు కలిసి కోతుల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా మట్టి నమూనా ఫలితాల కార్డులను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవోలు అరవింద్, నవీన్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం

- జనాభా లెక్కలు, సంక్షేమ పథకాలపై దిశానిర్దేశం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 04 అక్షరం న్యూస్::

రామగిరి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో బద్రి శైలజ రాణి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "జనాభా లెక్కల స్వీయ గణన--2027"పై అవగాహన కల్పించారు.సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ల్ 2, ల్ 3 జాబితాల్లో ఉన్న అర్హులైన లబ్ధిదారులను ల్ 1 జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామ పంచాయతీలో 150 నుంచి 200 వరకు కార్మికులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం కింద అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.ఇంకా గ్రామ పంచాయతీల్లో అవెన్యూ ప్లాంటేషన్, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, స్ట్రీట్ లైట్స్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సమ్మిరెడ్డి, సెన్సెస్ మాస్టర్ ట్రైనర్లు ఎం. చంద్రయ్య, ఏ. రవి మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రామగుండం సి అండ్ డబ్ల్యు రైల్వే డిపోలో కాంట్రాక్ట్ కార్మికులను కొనసాగించాలి: సీఐటీయూ డిమాండ్




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం సి అండ్ డబ్ల్యు రైల్వే డిపోలో ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కొనసాగించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు న్. బిక్షపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించి మాట్లాడారు.డిపోలో గత 15--20 సంవత్సరాలుగా 15 మంది మహిళా కార్మికులు, 8 మంది పురుష కార్మికులు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి కొత్త కాంట్రాక్టర్ ద్వారా పనులు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, నెల రోజుల ఆలస్యంగా మే 1న కొత్త కార్మికులతో పనులు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే మూడు రోజులుగా సంబంధిత అధికారులతో చర్చలు జరిపి, పాత కార్మికులనే కొనసాగించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే కొత్త టెండర్ నిబంధనల ప్రకారం 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉన్నవారికే అవకాశం ఉందని అధికారులు, కాంట్రాక్టర్ తెలియజేస్తున్నారని చెప్పారు. దీంతో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులను కొనసాగించాలంటూ వినతిపత్రం అందజేసినట్లు వివరించారు.ఈ సందర్భంగా న్. బిక్షపతి మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికులకు వయోపరిమితి నిబంధనలు వర్తించవని, అందువల్ల ఆ నిబంధనను ఎత్తివేసి ప్రస్తుతం పనిచేస్తున్న వారినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే కొత్త కార్మికులను అదనంగా నియమించుకోవచ్చే గానీ, పాత వారిని తొలగించడం అన్యాయమని అన్నారు. డిమాండ్‌ను పట్టించుకోకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం. రామాచారి (సీఐటీయూ జిల్లా కోశాధికారి), ఎండి యాసిన్, బొంకురి మహేష్, ఉప్పులేటి సరళ, రాధిక, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం చేసిన స్థానిక సర్పంచ్ వజ్జ అక్షయ్ వర్మ



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే4(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని వేలుబెల్లి లో తెలంగాణ రాష్ట్రమ పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రారంభోత్సవం చేసిన స్థానిక సర్పంచ్ వజ్జ అక్షయ్ వర్మ వారు మాట్లాడుతూ... రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు ఈ కార్యక్రమంలోబొజ్జ సునీల్ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వజ్జ సారయ్య, రాజు, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

## రామగుండం నగరం పాలకంలో

# 577 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి..

- ఎమ్మెల్యే మక్కాన్సింగ్
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గం సమావేశం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం ప్రజలకు చేరాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం సోమవారం ఎన్ టి పి సి , పి టి ఎస్ లోని కాకతీయ కళ్యాణ మండపంలో జరిగింది.



సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పేదలు, మహిళలు , నిస్సహాయ స్థితిలో ఉన్న వారి సంక్షేమం గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో కొన్నిటి వివరాలు ప్రజా ప్రతినిధులకు కూడా తెలియకపోవడంతో ప్రజలకు చేరడంలేదని తాను గమనించానని అన్నారు. ఆయా పథకాలపై అవగాహన కల్పించడానికి ప్రజా ప్రతినిధులతో అలాగే స్వశక్తి మహిళలతో సమావేశాలు నిర్వహిశీ చడానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ వినూత్న పథకాలు రూపొందిస్తూ అమలు చేయడాన్ని అభినందిస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వ హయాం లో బొందల గడ్డ గా మారిన రామగుండాన్ని నవ నిర్మాణం చేయడానికి మంత్రి శ్రీధర్ బాబు , ఉప ముఖ్యమంత్రి , ముఖ్యమంత్రి తో పాటు అందరు మంత్రులు సహకరిస్తున్నారని అన్నారు. దేశానికి వెలుగునిస్తున్నది , రాష్ట్రానికి త్రాగు నీరు,సాగు నీరు ఇస్తున్నది రామగుండమేనంటూ తాను వారిని ఒప్పించి ఆర్థిక విపత్కర పరిస్థితులలోనూ నిధులు రాబడుతున్నానని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రూ 577 .00 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పురోగతిలో ఉండగా సింగరేణి సంస్థ ద్వారా రూ 105.00 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రూ 230.00 కోట్లతో రామగుండం లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణం జరుగుతుందని అన్నారు. రూ 50.00 కోట్లతో ఐ టి ఐ ని ఎ టి సి గా అభివృద్ధి చేశామని అన్నారు. రూ 25.00 కోట్లతో రామగుండం లో ఫ్లై ఓవర్ , రూ 20.00 కోట్లతో పెద్దశీపేట డబుల్ రోడ్డు , రూ 60.00 కోట్లతో ధర్మారం కుక్కల గూడూరు రోడ్లు , రూ 110.00 కోట్లతో పెద్దశీపేట- గోలివాడ , వేమునూరు , మద్దిర్యాల రోడ్లు , రూ 150.00 కోట్లతో హామ్ రోడ్లు , రూ 75.00 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ రూ 400.00 కోట్లతో పాలకుర్తి ఇరిగేషన్ ప్రాజెక్ట్ , రూ 25.00 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనం , రూ 160.00 కోట్లతో ఆసుపత్రి మరో భవనం , రూ 50.00 కోట్లతో కోర్టు , రూ 36.00 కోట్లతో నర్సింగ్ కళాశాల , రూ 10.00 కోట్లతో పి జి కళాశాల పరిపాలనా భవనం , రూ 12.00 కోట్లతో అంబేద్కర్ పార్క్ చెప్పుకుంటూ పోతే ఈ రెండేళ్ల కాలంలో రామగుండంలో చేసిన అభివృద్ధి పనుల జాబితా చాంతాడంత అవుతుందని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నామని అన్నారు. సింగరేణి పాతపవర్ హౌజ్ స్థలంతో పాటు మరి కొన్ని ప్రభుత్వ స్థలాలు పరిశీలిస్తున్నామని అన్నారు. ఎన్ టి పి సి ద్వారా మరో నాలుగు 800 మెగా వాట్ల యూనిట్లతో పాటు , మేడిపల్లి ఓ సి పి లోనూ జల విద్యుత్ ఉత్పాదన కేంద్రశీ ఏర్పాటు చేయిస్తామని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో వారితో సోలార్ విద్యుత్ ప్లాంట్లు , పెట్రోల్ బంక్ లు ఏర్పాటుచేయిస్తున్నామని అన్నారు. నగరాన్ని విద్యా, వ్యాపార , ఉపాధి కల్పనా కేంద్రం తో పాటు పర్యాటక కేంద్రంగా కూడా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి ఇంటికి మంచి చేయాలనే సత్సంకల్పం తో పని చేస్తున్న తమ ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు.రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పదేళ్ళ పాటు నిర్లక్ష్యానికి గురైన నగరాన్ని తన అభివృద్ధి పనులతో ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ పునర్నిర్మాణం చేస్తున్నారని అన్నారు. ఈ పునర్నిర్మాణ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఎం ఎల్ ఎ నేతృత్వంలో రామగుండం నగరం త్వరలోనే అద్భుత నగరంగా తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా వెలుగొందుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మార్చి 6, 2026 న ప్రారంభమైన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వివిధ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రూ 577 కోట్లతో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద ఆస్తి పన్ను వసూలు చేయడంలో ,స్త్రీ నిధి పథకం అమలు చేయడంలో , వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు నిర్మించడంలో , అమృతం యాప్ లో నల్లాకనెక్షన్



వివరాలు అప్ లోడ్ చేయడంలో , నల్లా బిల్లులు ఆన్లైన్ చేయడంలో దేశంలో , రాష్ట్రంలో రామగుండం ఉత్తమ స్థానశీలో నిలిచిందని అన్నారు. జన గణనలో సెల్ఫ్



ఎన్యూమరేషన్ సౌలభ్యాన్ని ఉపయోగించుకొని స్వీయ నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో, ఆర్ డి ఓ గంగయ్య , నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర , పి డి ( హౌసింగ్ ) రాజేశ్వర్ , ఎన్ పి సి సి ఎల్ . ఎస్ . ఇ గంగాధర్ , డి ఇ ప్రభాకర్ ,ఎ డి ) అగ్రికల్చర్ శ్రీనాద్ , ఆర్ టి సి డి పో మేనేజర్ నాగ భూషణం , నీటి పారుదల విభాగం అధికారి శరత్ బాబు స్త్రీ నిధి ఆర్ ఎం ఓ దుర్గా ప్రసాద్ జిల్లా సంక్షేమాధికారి , ఎం ఇ ఓ , ఇంటర్మీడియేట్ బోర్డు అధికారి తదితరులు తమ విభాగాల వారీగా తమ ప్రగతి నివేదిక వివరించారు. రామగుండం , అంతర్గాం, పాలకుర్తి మండలాల అధికారులు , ఈ సంధర్భంగా ఆయా విభాగాలు వైద్య ఆరోగ్య శాఖ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంక్షేమ కార్యక్రమాల పురోగతి , మహిళా స్వశక్తి సంఘాల ఉత్పత్తుల విక్రయాల స్టాళ్లు ఏర్పాటు చేయగా ఎం ఎల్ ఎ , మేయర్ సందర్శించారు.

కార్యక్రమం అనంతరం ఎం ఎల్ ఎ చేతుల మీదుగా అదే వేదికపై విద్యుత్ భద్రత పోస్టర్ ఆవిష్కరించారు , కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు , చీరల పంపిణీ ప్రారంభించారు. రూ 48 కోట్ల 58 లక్షల విలువైన స్త్రీ నిధి చెక్కులు పంపిణీ చేశారు . పి ఓ ఎస్ యంత్రాలను ఎస్ ఎల్ ఎఫ్ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలని కవిత , మార్కెట్ కమిటీ ఛైర్మన్ గడ్డం తిరుపతి, పలువురు కార్పొరేటర్లు ,గ్రామాల సర్పంచ్ లు , వార్డు సభ్యులు , ఆర్ పి లు పాల్గొన్నారు.

## దాహార్తితో అలమటిస్తున్న మూగజీవాలు

మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే4(అక్షరం న్యూస్ )



మహబూబాబాద్ జిల్లాలో దారుణం: దాహంతో అల్లాడుతున్న మూగజీవాలు.

గోవధకు తరలిస్తుండగా అడ్డుకున్న పోగుళ్లపల్లి యువకులు యజమానులు లేక, నీళ్లు దొరక్క అనాథలుగా మారిన పశువులు మహబూబాబాద్ జిల్లాలో మూగజీవాల రోదనలు మిన్నంటుతున్నాయి. మండుతున్న ఎండలు ఒకవైపు.. తాగడానికి చుక్క నీరు లేక మరోవైపు పశువులు విలవిల్లాడుతున్నాయి. గోవధ కోసం అక్రమంగా తరలిస్తున్న వాహనాలను గ్రామస్థులు అడ్డుకోవడంతో.. ఆ మూగజీవాల పరిస్థితి ఇప్పుడు 'అడకత్తెరలో పోకచెక్క'లా మారింది. రాత్రంతా నిద్రలేక, పగలంతా నీరు లేక అల్లాడుతున్న ఆ జీవాల దీనస్థితి మహబూబాబాద్ జిల్లా కొత్తవాడ మండలం ముస్లిం అటవీ ప్రాంతంలో హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. గత రాత్రి భద్రాద్రి కొత్తగూడెం చెర్ల ప్రాంతం నుండి కొన్ని బొలెరో వాహనాల్లో మూగజీవాలను అక్రమంగా గోవధ కోసం తరలిస్తుండగా. పోగుళ్లపల్లి గ్రామ యువకులు గమనించారువెంటనే అప్రమత్తమై వాహనాలను వెంబడించి అడ్డుకున్నారుఅయితే, వాహనాలు పట్టుబడ్డాయనే సమాచారం అందడంతో.. వెనుక వస్తున్న మిగతా వాహనాల డ్రైవర్లు పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు తమ వాహనాల్లోని పశువులను అదే ప్రాంతంలో రోడ్డుపై వదిలేసి పరారయ్యారు. అప్పటికే ఆకలి, దాహంతో ఉన్న ఆ మూగజీవాలు.. రాత్రంతా దిక్కుతోచని స్థితిలో అక్కడే ఉండిపోయాయి రాత్రి నుంచి ఎండ తీవ్రత పెరగడంతో ఆ పశువుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. చుక్క నీరు దొరక్క, ఆకలితో నకనకలాడుతూ అవి వేస్తున్న ఆర్తనాదాలు స్థానికులను కలచివేస్తున్నాయి. యజమానులు లేరు.. పట్టించుకునే నాథుడు అంతకన్నా లేడు. గోవధ నుంచి రక్షించామన్న సంతోషం ఉన్నా.. ఇప్పుడు అవి కళ్ల ముందే దాహంతో అలమటిస్తుంటే ఏం చేయాలో పాలుపోని స్థితిలో గ్రామస్థులు ఉన్నారు నిన్నటి నుంచి వీటికి నీళ్లు లేవు, మేత లేదు. అధికారులు వెంటనే స్పందించి వీటిని గోశాలలకు తరలించాలి లేదా నీటి సౌకర్యం కల్పించాలి అక్రమ రవాణాదారుల స్వార్థానికి మూగజీవాలు బలైపోతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, పశు సంవర్ధక శాఖ అధికారులు తక్షణమే స్పందించి.. ముష్మి అటవీ ప్రాంతంలో అల్లాడుతున్న ఆ మూగజీవాలకు ప్రాణదానం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## బ్యాటింగ్ వైఫల్యంతో సన్‌కు ఓటమి..

సొంతగడ్డపై డబుల్ హ్యాట్రిక్ విజయాలు సాధించాలని ఉవ్విళ్లూరిన సన్ రైజర్స్ కు భంగపాటు ఎదురైంది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ లో – వికెట్లతో పరాజయం పాలైంది. అంతకుముందు టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ 19 ఓవర్లలోనే 165 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ సూపర్బ్ ఫిఫ్టీ (28 బంతుల్లో 61, 9 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వరణ్ చక్రవర్తికి మూడు వికెట్లు దక్కాయి. అనంతరం కేకేఆర్ టార్గెట్ ను ఈజీగా ఛేజ్ చేసింది. కేవలం 18.2 ఓవర్లలో 3వికెట్లకు 169 పరుగులు చేసి గెలుపొందింది. వన్ డౌన్ బ్యాటర్ అంగ్ క్రిష్ రఘువంశీ స్టన్నింగ్ ఫిఫ్టీ (47 బంతుల్లో 59, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. కమిన్స్, శివాంగ్, సాఖిబ్ హుస్సేన్ కు తలో వికెట్ దక్కింది. ఈ విజయంతో కోల్ కతా తన ప్లే ఆఫ్ అవకాశాలను సజీవంగానే ఉంచుకుంది. మరోవైపు ఈ మ్యాచ్ లో గెలిస్తే టేబుల్ టాపర్ అయ్యే సువర్ణావకాశాన్ని సన్ చేజార్చుకుంది. ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన కేకేఆర్ కు ఓపెనర్లు ఫిన్ అలెన్ (13 బంతుల్లో 29, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), కెప్టెన్ అజింక్య రహానే (36 బంతుల్లో 43, 4 ఫోర్లు, 1 సిక్సర్) అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా మళ్లీ జట్టులోకి వచ్చిన ఫిన్.. ఆరంభ ఓవర్ నుంచి సిక్సర్లతో రెచ్చిపోయాడు. తక్కువ సమయమే గడిపినా కానీ ఇంపాక్ట్ వేశాడు. ఎట్టకేలకు అతడిని కమిన్స్ పెవిలియన్ కు పంపాడు. ఆ తర్వాత రఘువంశీతో కలిసి ఇన్నింగ్స్ ను రహానే ముందుకు నడిపించాడు. వీరిద్దరూ సాధికారికంగా ఆడటంతో స్కోరు బోర్డు పరుగు లెత్తింది. పవర్ ప్లేలో 71 పరుగులను పిండుకుంది. రఘువంశీ-రహానే ఇద్దరు కలిసి, ఆతిథ్య బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ స్కోరును నడిపించారు. ఈక్రమంలో అర్ధ సెంచరీకి చేరువైన రహానేను సాఖిబ్ హుస్సేన్ బోల్తా కొట్టించాడు. దీంతో 84 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత రింకూ సింగ్ (22 నాటౌట్) తో కలిసి ఇన్నింగ్స్ ను నడిపించే ప్రయత్నం చేశాడు రఘువంశీ. ఈక్రమంలో 39 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత రఘువంశీ ఔటైనా.. రింకూ, కామెరూన్ గ్రీన్ (3 నాటౌట్) తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

## కంకర పరిచారు నిర్మాణం మరిచారు

- రోడ్డు నిర్మాణం లో జాప్యం /
- ఇబ్బంది పడుతున్న వాహన దారులు



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మే5(అక్షరం న్యూస్ ) (పభుత్వం (గామీణ రోడ్ల అభివృద్ధి కోట్ల రూపాయలు మంజూరు చ్హస్తుతున్నా అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో వాటి పనులు పూర్తి కాకపలు (గామాల రోడ్ల దశ మారడం లేదు అధ్వానంగా మారిన పుట్టలభూపతి రోడ్డు నిర్మాణానికి గత (పభుత్వం దాదాపు రూ 2 కోట్లు మంజూరు చేసింది నిధులు మంజూరైన పనులు ముందుకు సాగడం లేదు ఇట్టి పనులు చేపట్టిన కాం(ట్రాక్టర్ మూడు కిలోమీటర్ల ఈమార్గంలో పలు చోట్ల కంకర మా(తమే వేసి వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పనులు (పాంభించి నెలలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగామారింది గతంలో గుంతలు పడి ఇబ్బంది పడగా రోడ్డు నిర్మాణం జాప్యంతో మరో రకంగా ఇబ్బందులు పడడం జరుగుతోందని వాహనదారులు అక్షరం (పతినిధి కి తెలిపారు వాహన టైర్ నుండి కంకర రాళ్లు ఎగిరి పడడంతో పలువురికి గాయాల పాలవుతున్నారు మరోవైపు దుమ్ము దులితోరహదారి వెంట వెళ్లే (పయాణికులు ఇబ్బంది పడుతున్నారు అంతేకాక ఈదారి వెంబడి నిత్యం రైతులు పంట పొలాల వద్దకు వెళ్లాలన్నాకూడా ఇబ్బంది పడుతన్నామని రైతులు గగ్గోలు పెడుతున్నారు ఈరోడ్డు గుండా (పతి రోజు వందలాది వాహనాలు రాక పోకలు సాగిస్తుండగా తాము నరకం అనుభవిస్తున్నామని పలువురు వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు..

- అక్రమ రవాణా జరిగితే 8712659111 కు సమాచారం ఇవ్వాలి...పోలీస్ కమిషనర్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)

ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిననిబంధనలు, చట్టపరమైన అంశాలపై గో రక్షణ కమిటీ తో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు వుంటాయని అన్నారు.పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే 8712659111 కు, స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు.ఇప్పటికే జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించాలని ఆదేశించామన్నారు. ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు మూడు షిఫ్టులలో చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసారని అన్నారు. పశువుల రవాణాదారులు అందరూ పశువైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు. శాంతిని కాపాడటానికి జంతు సంక్షేమ నిబంధనలను పాటించడానికి పరిపాలనకు సహకరించాలని సంబంధిత వర్గాలందరికీ విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు.కార్యక్రమంలో ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, మహేష్, సిఐ లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్,టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం నియోజకవర్గం , చుంచుపల్లి మండలం, విద్యానగర్ లోని భువన గార్డెన్స్ నందు భూక్యా పూలియా-శాంతి దంపతుల కుమారుడు చిరంజీవి వెడ్స్ రాజేశ్వరి వివాహ విందు వేడుకలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి జనరల్ సె(కెటరీ నాగా సీతారాములు,మాజీ సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు,ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు , మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం,ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి,వార్డు సభ్యులు జకరయ్య,సీనియర్ నాయకులు కృష్ణమోహన్, చావాశ్రీను,కృష్ణ, లాల్ సింగ్,గణేష్,కోటి,రమేష్,నగేష్,భీమా యువజన కాంగ్రెస్ నాయకులు కొమారి రవీందర్,గూగులోత్ కోటేష్,సాయిచంద్ వ ం రి య ం ం ప్రజాప్రతినిధులు, పార్టీ నా య ం క ం లు ం , బ ం ధ ం వి ం త్ర ం లు ం , శ్రే యో భి లా ష ం లు ం పాల్గొన్నారు .



### విద్యుత్ రంగంలో సాంకేతిక నష్టాలను

# అధిగమించడానికి కృత్రిమ మేధ వినియోగం

- ఎన్ టి పి సి లో ఏఐ అమలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశంలోని విద్యుత్ రంగంలో విద్యుత్ దొంగతనం, మోసం మరియు సాంకేతిక నష్టాలను ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×)ను ఒక శక్తివంతమైన సాధనంగా ఎక్కువగా వినియోగిస్తోంది. అధునాతన విశ్లేషణలు, మెషిన్ లెర్నింగ్ మరియు స్మార్ట్ మీటర్ల నుండి లభించే డేటాను ఉపయోగించుకోవడం ద్వారా, సాంకేతికేతర నష్టాలను అపూర్వమైన వేగం మరియు కచ్చితత్వంతో గుర్తించి, పరిష్కరించడానికి అధికారులకు వీలు కల్పిస్తోంది.

కమ్యూనికేషన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీకి సమర్పించిన నివేదికలలో, గ్రిడ్ నిర్వహణ, కచ్చితమైన విద్యుత్ డిమాండ్ అంచనా, మరియు విద్యుత్ వ్యవస్థలోకి పునరుత్పాదక శక్తిని సజావుగా అనుసంధానించడం కోసం ఏఐ అప్లికేషన్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారని విద్యుత్ మంత్రిత్వ శాఖ పేర్కొంది.శక్తి వృధాను తగ్గించడం, నిర్వహణ ఖర్చులను తగ్గించడం, స్వచ్ఛమైన మరియు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని వేగవంతం చేయడం వంటి కీలక రంగాల సవాళ్లను పరిష్కరించగల సామర్థ్యం ఏఐకి ఉందని, తద్వారా జాతీయ మరియు ప్రపంచ సుస్థిరత లక్ష్యాలకు ఇది దోహదపడుతుందని అది పేర్కొంది.జరుగుతున్న పరిణామాలను వివరిస్తూ, సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ ఒక ూ×/మీ-ఆధారిత అంచనా వ్యవస్థను ఏర్పాటు చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ వ్యవస్థ, అధునాతన అల్గారిథమ్‌లతో పాటు ×శీ-ఆధారిత పర్యవేక్షణ కేంద్రాల నుండి నిజ-సమయ వాతావరణ డేటా, ఉపగ్రహ సమాచారం మరియు గత సౌర వికిరణ నమూనాలను ఉపయోగించి, మరుసటి రోజు మరియు ఆ రోజులోని అంచనాలను కచ్చితంగా రూపొందిస్తుంది. ఇది, గతంలో ఉన్న మాన్యువల్ మరియు ఇతర సంస్థల అంచనా పద్ధతుల స్థానాన్ని భర్తీ చేసింది, ఎందుకంటే ఆ పద్ధతులలో తప్పులు జరిగే అవకాశం ఎక్కువగా ఉండేది.స్వయంచాలిత వ్యవస్థ షెడ్యూలింగ్ కచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి, డీవియేషన్ సెటిల్‌మెంట్ మెకానిజం కింద డీవియేషన్ ఛార్జీలను తగ్గించడానికి, మరియు పునరుత్పాదక ఇంధన ఏకీకరణ మరియు గ్రిడ్ అనుగుణ్యతను పెంపొందించడానికి సహాయపడింది. అదేవిధంగా, గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఏఐ ఎం ఎల్ ఆధారిత స్వల్పకాలిక డిమాండ్ అంచనా నమూనాను అభివృద్ధి చేయడం ద్వారా తన అంచనా సామర్థ్యాలను అప్‌గ్రేడ్ చేయడానికి కృషి చేస్తోంది. ప్రతిపాదిత వ్యవస్థ, వాతావరణ పరిస్థితులు, చారిత్రక డిమాండ్ డేటా, మరియు సెలవులు, వారాంతాలు వంటి అంశాలను ఏకీకృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా మరుసటి రోజు అంచనాల కోసం 3--5% మీన్ అబ్సొల్యూట్ పర్సెంటేజ్ ఎర్రర్ (హీూజు) ను లక్ష్యంగా పెట్టుకుంది. సైబర్ భద్రతకు సంబంధించిన ఆందోళనల విషయమై, విద్యుత్ రంగంలో సైబర్ భద్రత నిబంధనలను సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఖరారు చేసే ప్రక్రియలో ఉందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నిబంధనల ఉద్దేశ్యం, సోలార్ ఇన్వర్టర్లతో సహా విద్యుత్ వ్యవస్థ భాగాల నియంత్రణ, నిర్వహణ, అలాగే రియల్-టైమ్ డేటా మార్పిడి జాతీయ సరిహద్దుల్లోనే ఉండేలా చూడటం. విద్యుత్ రంగంలో ఉపయోగించే ఐటీ పరికరాలు, సేవలకు తప్పనిసరి భద్రతా అనుమతులు పొందడం ద్వారా భద్రతా చర్యలను పటిష్టం చేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ ఇంకా పేర్కొంది. 2026 జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా, అటువంటి పరికరాలను కొనుగోలు చేసే ముందు జాతీయ భద్రతా మండలి సచివాలయం నిర్వహించే ట్రస్టెడ్ టెలికాం పోర్టల్ ద్వారా తప్పనిసరిగా అనుమతి పొందవలసి ఉంటుంది.ప్రతిపాదిత నియంత్రణ చట్రం మరియు సైబర్ సెక్యూరిటీ చర్యల లక్ష్యం, ఇంధన వ్యవస్థలో ఏఐ వంటి అధునాతన డిజిటల్ టెక్నాలజీల సురక్షితమైన అనుసంధానాన్ని నిర్ధారిస్తూనే, భారతదేశ విద్యుత్ మౌలిక సదుపాయాల స్థితిస్థాపకతను బలోపేతం చేయడం లాంటి చర్యలు ఏ ద్వారా చేపడతారు.

# బిజెపి ఘన విజయంతో తల్లాడలో సంబరాలు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 /తల్లాడ (అక్షరం న్యూస్)

దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, పలు రాష్ట్రాల్లో పార్టీ శక్తివంతమైన ప్రదర్శన కనబరిచింది. భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో విజయం సాధించి, తమిళనాడులో కూడా గణనీయమైన పురోగతి నమోదు చేసింది.ఈ విజయోత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. తల్లాడ



రింగురోడ్డులో పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ ఆనందోత్సాహాలతో విజయాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా నాయకుడు ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎలాంటి ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం ఖాయం అనే నమ్మకాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్నికలు దేశభక్తులకు, దేశద్రోహులకు మధ్య జరిగిన పోరాటమని, అందులో దేశభక్తులు విజయం సాధించారని దేశ ప్రజలు కో ర ు క ు ం ట ు న్నా ర నే విషయం ఈ ఫలితాలు స ్ప ష ్ట ం గా తె లి య ు జే స్తు న్నా య ు ని అన్నారు.ఈ విజయోత్సవ



పేర్కొన్నారు. అలాగే నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, ఆయన పరిపాలన కొనసాగాలని యావత్తు కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు గాదె కృష్ణారావు పెరిక కిరణ్ యుద్దనపూడి శ్రీనివాస్ వాడపల్లి నాగేశ్వరరావు కటికి నరసింహారావు సమ్మెటరాంబాబు రాము స్థానికులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వేసవి ముంగిట ఎంపీ వరాల జల్లు..

- ప్రజల దాహార్తి తీర్చేందుకు 43 చేతిపంపుల ..
- ఏర్పాటుకు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శ్రీకారం..
- రూ. 34.40 లక్షల ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు..
- యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)

ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని పలు మండలాల్లో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నడుం బిగించారు. ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా తన ఎంపీ లాడ్స్ (ఎం పిఎల్ ఏడిఎస్) నిధుల నుంచి రూ.34.40 లక్షలతో కొత్త చేతిపంపుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఏడాది మార్చిలోనే పలుచోట్ల చేతిపంపులు ఏర్పాటు చేయించగా.. 2025-26 ఆర్థిక సంవత్సర నిధులతోనే సత్తుపల్లి, మధిర, పాలేరు, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 20 మండలాల్లో ఈ పనులను చేపట్టేందుకు జిల్లా యంత్రాంగానికి ఆ య ం న ఆదేశాలు జారీ చేశారు.



### మండలాల వారీగా నిధుల కేటాయింపు ఇలా..

ఉభయ జిల్లాల వ్యాప్తంగా మొత్తం 20 మండలాల్లో చేతిపంపుల ఏర్పాటు పనులను చేపట్టనున్నారు. ఏన్కూరు మండలంలో అత్యధికంగా 6 చేతిపంపుల కోసం రూ.4.80 లక్షలు మంజూరు చేయగా, లక్ష్మీదేవిపల్లి మండలంలో 5 చేతిపంపుల కోసం రూ. 4 లక్షల నిధులను కేటాయించారు. సింగరేణి మండలంలో 4 పంపులకు రూ. 3.20 లక్షలు, చంచుపల్లి, సుజాతానగర్, అశ్వారావుపేట మండలాల్లో 3 చేతిపంపుల చొప్పున ఒక్కో మండలానికి రూ.2.40 లక్షల నిధులు అందనున్నాయి.అదేవిధంగా వైరా, బోనకల్, మధిర, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట మండలాల్లో ఒక్కో మండలంలో రెండేసి చేతిపంపుల చొప్పున రూ. 1.60 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఇక కొణిజర్ల, ముదిగొండ, తల్లాడ, నేలకొండపల్లి, ఎర్రుపాలెం, కల్లూరు, కొత్తగూడెం, చంద్రుగొండ మండలాల్లో ఒక్కో చేతిపంపు ఏర్పాటుకు రూ. 80 వేల చొప్పున నిధులను కేటాయించారు. ఈ నిధులన్నీ కూడా గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్డబ్ల్యు.ఎస్) ద్వారా ఖర్చు చేయనున్నారు.యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి: ఎంపీ రఘురాం రెడ్డిప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 43 పనులకు వెంటనే పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎంపీ రఘురాం రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా..ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నీటి సమస్య తలెత్తకుండా ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నగల దుకాణాల పరిసరాల్లో అత్యున్నత నాణ్యత గల సిసిటివి కెమెరాలను, ఆటోమాటిక్ అలారం సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలి..

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4( అక్షరం న్యూస్)

నగల దుకాణాల పరిసరాల్లో అత్యున్నత నాణ్యత గల సిసిటివి కెమెరాలను, ఆటోమాటిక్ అలారం సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో పిఎంజె జ్యువెలర్స్‌లో జరిగిన దోపిడీ, కాల్పుల ఘటన నేపథ్యంలో ఖమ్మం నగరంలోని నగల దుకాణాల యజమానులతో, షోరూం దుకాణాల ప్రతినిధులతో సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... నగల దుకాణాల్లో భద్రతతో పాటు సీసీటీవీ నిఘా, అలారం వ్యవస్థలు, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు పెంచాలని సూచించారు. అదేవిదంగా మెటల్ డిటెక్టర్ పరికరాలను అమర్చుడం ద్వారా భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. నగల దుకాణాల వద్ద భద్రతను విధిగా సమీక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిదంగా పగలు, రాత్రివేళల్లో ఆయుధాల కలిగిన పోలీస్ బృందాలతో ప్రత్యేక గస్తీ నిర్వహిస్తూ.. నిఘాను పెంచాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో సైతం ఇటువంటి దోపిడీ ఘటనలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో పునరావతం కాకుండా అడ్డుకునేందుకు నిరంతరం అప్రమత్తం ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని పేర్కొన్నారు.సమావేశంలో ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రరెడ్డి, ఎస్బి ఏసీపీ మహేష్, సిఐలు కరుణాకర్, మోహన్ బాబు, బాలకృష్ణ, మురళి, సంజీవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాతర్లపాడు లో అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,డిసిసి మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో గత రాత్రి ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదం లో మొక్కజొన్న పంట తో పాటు సుమారు ముప్పై గొర్రెల



వరకు మృత్యువాత పడ్డాయి..విషయం తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులునూతి సత్యనారాయణ గౌడ్,డీసీసీ మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ గ్రామానికి వెళ్లి అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించారు..ఘటన జరిగిన తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు..బాధితులు అధైర్య పడవద్దని ప్రభుత్వం ద్వారా వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు...ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు, గోవిందారావు,మడుపల్లి భాస్కర్,బందెల నాగార్జున,పాతర్లపాడు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..



# నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా.....

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- 80 కంపెనీల ద్వారా 3200 పైగా ఉద్యోగ అవకాశాలు..
- ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు..
- ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి..
- ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)

నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మసీ, బ్యాంకింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, తదితర రంగాలకు చెందిన 80 కంపెనీలు పాల్గొని సుమారు 3200 పైగా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.ఈ రోజు ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రైవేట్ ఉద్యోగాలను నిర్లక్ష్యం చేయకూడ దని స్పష్టం చేశారు. మన లక్ష్యాలపై దృష్టి ఉంచుకుంటూనే ప్రస్తుతం లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉండకుండా, ప్రారంభంలో వేతనం తక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగాన్ని స్వీకరించి అనుభవాన్ని సంపాదించు కోవాలని తెలిపారు.



ప్రైవేట్ రంగంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ఉండాలని సూచించారు. తనకు తెలిసిన ఒక వ్యక్తి 12 వేల వేతనంతో ఉద్యోగాన్ని ప్రారంభించి 8 సంవత్సరాల్లో లక్షల్లో సంపాదిస్తున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మనకు ఇతర లక్ష్యాలు ఉన్నప్పటికీ ఇలాంటి అవకాశాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఉద్యోగం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని, అలాగే విలువైన అనుభవం కూడా లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్, డీట్, జిల్లా అధికారులు, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఈడిఎం దుర్గాప్రసాద్, డిఫెన్స్ అకాడమీ ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ఖమ్మం జిల్లా జర్నలిస్టుల

# అక్రిడిటేషన్ అక్రమాల పై విచారణ చేపట్టాలి..

- జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాలో 2026-28 సంవత్సరం మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల నియామకం, అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, దీనిపై సమగ్ర విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపకులు మామిడి సోమయ్య, ఖమ్మం యూనియన్ నాయకులను కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నగేష్ ల నేతృత్వంలో ప్రతినిధి బృందం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో, ఖమ్మం జిల్లాలో కమిటీ నియామకం, దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత లోపించిందని, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని,ముఖ్యంగా, ఖమ్మం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల నియామకంలో అన్ని జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించకుండా, ఒకే యూనియన్ కు చెందిన పలువురికి ప్రాధాన్యత ఇచ్చినట్లు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని,కమిటీ నియామకం ప్రక్రియపై ముందస్తుగా ఎలాంటి అధికారిక నోటీసు లేదా సమాచారం ఇవ్వకుండానే గోప్యంగా నిర్వహించినట్లు జర్నలిస్టు వర్గాల్లో అనుమానాలు నెలకొన్నాయని, వారు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఆన్లైన్ లో దాఖలు చేయబడిన దరఖాస్తుల పరిశీలనలో అనర్హమైన దరఖాస్తులకు కూడా ఆమోదం తెలిపినట్లు సమాచారం అందుతోందని, ప్రభుత్వ జీవో నెం. 252 ప్రకారం నిర్దేశించిన ప్రమాణాలు, పత్రికల ప్రామాణికత, సర్క్యులేషన్ ఆధారాలు, సంస్థ అనుమతులు, నియామక పత్రాలు, అనుభవ ధృవీకరణ పత్రాలు, పే స్లిప్పులు వంటి ముఖ్యమైన పత్రాలను సమగ్రంగా పరిశీలించకుండానే అక్రిడిటేషన్ కార్డులజారీ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోందని, వాటిని బహిర్గతం చేస్తూ చర్యలు చేపట్టాలని కోరారు. వెరిఫికేషన్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించకుండా తూతూ మంత్రంగా పూర్తి చేసినట్లు, మీడియా రంగంపై సరైన అవగాహన, ఫీల్డ్ అనుభవం లేని వారిని కూడా అర్హులుగా పరిగణించినట్లు అభ్యంతరాలు ఉన్నాయని, ఈ పరిణామాల వల్ల నిజంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందనివారు ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల పై అంశాలపై సమగ్ర విచారణ జరిపించి, నిబంధనలకు విరుద్ధంగా ఆమోదించబడిన దరఖాస్తులను పునఃపరిశీలించి, అర్హులైన, నిజమైన మీడియా ప్రతినిధులకు మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా, భవిష్యత్తులో మీడియా అక్రిడిటెషన్ కమిటీలో అన్ని సంఘాలకు తగిన ప్రాధాన్యత చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి, మీడియా అక్రిడిటేషన్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, సమాన అవకాశాలు పాటించబడేలా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ (౧-2843), అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ మరియు మామిడాల కిరణ్, టీబీజేఎ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఎ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, రమ్య, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# నారాయణఖేడ్ మున్సిపల్ కోఆప్షన్ లు4 కాంగ్రెస్ పార్టీ కైవసం



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్/మే4/అక్షరం న్యూస్ : సోమవారం నారాయణఖే డ్ మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికల్లో నాలుగు కోఆప్షన్ మెంబర్ల ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది, కాంగ్రె స్ పార్టీ కౌన్సిలర్లు ఏకాభిప్రాయంగా వీరిని ఎన్నుకున్నారు. 01)మైనార్టీ దీజ-జు )-మొ హమ్మద్ అబ్దుల్ కయుం(ముంతాజ్ సెట్)
02)కురుమ దీజ-దీ):నర్సు గోండ03) మై నారిటీ దీజ-జు )అర్ఫిన్ సుల్తాన్ మహమ్మద్ అబ్దుల్ మోహిజ్ 04) వీరశైవ లింగాయత్ దీజ-ఇ) శెట్టి రేష్మ శెట్టి శంకర్ఎక్స్ అఫీషియ ల్ సభ్యునిగ హాజరైన నారాయణఖేడ్ ఎ మ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నూతనం గా ఎన్నికైనటువంటి కోఆప్షన్స్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ అభివృద్ధిలో మీయొక్క సలహాల్లో కీలకం గా వ్యవహరించాలని వారికి తెలియజేశా రు.రాబోయే కాలంలో నారాయణఖేడ్ ము న్సిపల్ ను అన్ని రకాల్లో అభివృద్ధి చేస్తామ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి మున్సిపల్ చై ర్మన్ నగేష్ కుమార్ శేట్కర్,వైస్ చైర్మన్ దా రం శంకర్ సెట్, మున్సిపల్ కౌన్సిలర్లు బా ణాపురం రాజు,రుక్మిణి గోపాల్రెడ్డి,మహేష్చౌహన్,షారుఖాన్, సజియ తరుణం ఎం ఎ సుబుర్,ఫర్హాన బేగం మైతాబ్ ,వివేకా నంద,సురేఖ,లక్ష్మణ్, విజయ్ బుజ్జి,నజీబ్ ,పి.రామ కృష్ణ మరియు మున్సిపల్ ముక్య నాయకులు కాంగ్రెస్ పార్టీ.నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం విజయవంతం




సంగారెడ్డి జిల్లా / నారాయణఖేడ్ /మే 4/ అక్షరం న్యూస్: నారాయణఖేడ్ సబ్ కలెక్ట ర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హార తి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి 24 దరఖా స్తులు స్వీకరించబడినవి. ఈకార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు మండల పరి షత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు ), తాసిల్దార్లు ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్( రూ రల్ వాటర్ సప్లై), వ్యవసాయ, ఆరోగ్య వై ద్య, విద్య, సివిల్ సప్లై, సోషల్ వెల్ఫేర్ తది తర శాఖలఅధికారులు ప్రజల నుండి స్వీక రించబడినఅర్జీలనుపరిశీలించారు. సంబం ధిత శాఖల అధికారులు స్వీకరించిన విన తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స బ్ కలెక్టర్ ఉమా హారతి అధికారులను ఆ దేశించారు.

## ఎమ్మెల్యే కృషితో బస్ సర్వీస్ పునః ప్రారంభం.



కామారెడ్డి/ఎల్లారెడ్డి/మే 4/అక్షరం న్యూస్:
లింగంపేట్ మండల ప్రజలు గత 20 సంవ త్సరాలుగాఎదురుచూస్తున్న బస్సు సర్వీస్ సమస్యకుఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కృషితో పరిష్కారం లభించింది. లిం గంపేట్ నుండి అయ్యాపల్లి, అయ్యాపల్లి తండా, శెట్టపల్లి, శెట్టపల్లి సంగారెడ్డి, పరమ ల్లా పరమల్లా తండా గ్రామాల ప్రజలు ఇన్ని రోజులుగా బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా విద్యా ర్థులు,మహిళలు రవాణా సౌకర్యం లేక ఇ బ్బంది పడుతూ, ప్రభుత్వ ఉచిత బస్సు సేవలనుకూడావినియోగించుకోలేకపోయా రు. ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామ స్తులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కలిసి వి జ్ఞప్తి చేయగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంట నే బస్సు సర్వీస్ ను పున ప్రారంభించారుబస్సు సర్వీస్ ప్రారంభం కావడంతో వివిధ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎ మ్మెల్యే మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తె లిపారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మునిసిపల్ కమిషనర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 4/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాం గ్వన్ ను ఎల్లారెడ్డి మునిసిపల్ కమిషనర్ జగ్జీవన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నుండి బదిలీపై వచ్చిన ఆయన శనివారం ఎల్లారెడ్డి మునిసిపల్ కమిషనర్ గా బాధ్య తలు చేపట్టారు. ఈ మేరకు కలెక్టర్ ను కలి సి పూలమొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు పట్టణంలోని పలు అంశాలపై చ ర్చించారు.

# ప్రజావాణికి పది ఫిర్యాదులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 4/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి రెవిన్యూ డివిజన్ లోని ఆర్ డి ఓ కార్యాలయంలో సోమవారం ప్ర జావాణికార్యక్రమాన్నినిర్వహించారు. ఎల్లా రెడ్డి ఆర్ డి ఓ ఆర్ ప్రభాకర్ ఆధ్వర్యంలోజ రిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖ లకు చెందినడివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. డివిజన్ కేంద్రంలోని వివిధ గ్రా మాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుం డి అధికారులు ఆర్జీలను స్వీకరించారు. రె వెన్యూ శాఖకు సంబంధించి నాలుగు అర్జీ లు, మునిసిపల్ శాఖకు చెందినమూడు అ ర్జీలు,పంచాయతీ రాజ్ కుసంబంధించి ఒక ఫిర్యాదు, విద్యుత్ శాఖకుసంబంధించి ఒక ఫిర్యాదులుఅందాయి. ప్రజావాణికి వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు పం పించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని ఆర్డిఓ ప్రభాకర్ అధికారులను ఆ దేశించారు.

# లింగంపేట మైనారిటీగురుకులకళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**●కళాశాల ప్రిన్సిపల్: మధుసూదన్ రావు**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 4/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా లింగంపేట మండ ల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురు కులకళాశాలలో2026--27 విద్యాసంవత్స రానికి గాను ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మధు సూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీ సీ, బైపిసిగ్రూపులలో మైనారిటీవిద్యార్థులు 60 సీట్లకు దరఖాస్తులుచేసుకోవచ్చని తెలి పారు. ఎస్సీ ఎస్టీ బీసీఓసి విద్యార్థులు 20 సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మైనారిటీ గురుకులకళాశాలలో సకల సౌక ర్యాలతో అందిస్తున్న నాణ్యమైన విద్యను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9948 5954 06 నెంబర్ కుసంప్రదించాల ని తెలిపారు.

# టైలరింగ్ , బ్యూటిషన్ కోర్సులు పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి బండ్రు శోభారాణి.



యాదాద్రి భువనగిరి జిల్లా/ యాదగిరిగుట్ట / మే 04 / అక్షరం న్యూస్ -: : హైదరాబాద్ కుషాయిగూడ లోని రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో జరిగిన టైలరింగ్ మరియు బ్యూటిషన్ కోర్సులు పూర్తయిన సందర్భంగా మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి బండ్రు శోభారాణి

# ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రోడ్డుపై నిరసన.



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 04 / అక్షరం న్యూస్ - : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావుపై ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో ప్రధాన రోడ్డుపై నిరసన చేస్తూ అయిలయ్య' బీర్ల అయిలయ్య డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద బీర్ల అయిలయ్య దిష్టిబొమ్మ దహనం చేశారు. 6సార్లు ఎమ్మెల్యేగా, ఇరిగేషన్ శాఖ, ఆర్థికశాఖ, వైద్యారోగ్యశాఖ మంత్రిగా ఈ రాష్ట్రానికి సేవ చేసిన మాజీ మంత్రి హరీశ్ రావు హోదాను మరిచి, అదిష్టానం మెప్పుకోసం నోటికి వచ్చినట్టుగా మాట్లాడితే సహించేది లేదన్నారు. మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలన్నారు. అధికారంలో ఉన్నామని విర్రవీగి నోరు జారితే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఇప్పటివరకు వరిధాన్యం కొనుగోళ్లు కేంద్రాల్లో 30 శాతం వడ్లను కొనుగోలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో రైతులే కర్రకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే హరీశ్ రావుకు క్షమాపణలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం

**● ఏ.ఐ.కే.ఏం.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేజాడి కుమార్.**



యాదాద్రి భువనగిరి జిల్లా/ యాదగిరిగుట్ట : మే 04 / అక్షరం న్యూస్ రైతులు పండించిన దాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయడం ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అఖిల భారత రైతు -కూలీ సంఘం (ఏ.ఐ.కె.యం.ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు.

ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఐకేపీ , పి ఎ సి ఎస్, స్వచ్ఛంద సంస్థలు కేంద్రాలలో ప్రభుత్వ వైఫల్యం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు రోజుల తరబడి నిరీక్షణ చేస్తున్నారని అన్నారు. 45 డిగ్రీల ఎర్రటి ఎండలో అవస్థలు పడుతున్నారని తెలిపారు. లారీల కొరత మూలంగా అన్ని వడ్ల కొనుగోలు సెంటర్ల వద్ద 100 నుండి 1000 బస్తాల వరకు బస్తాలు నిల్వ ఉండడం జరిగింది.ధాన్యం కొనుగోలు ఆగిపోయిందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై అధికార యంత్రాంగం స్పందించి కొనుగోలును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద బస్తాకు రెండు నుండి నాలుగు కేజీల తరుగు తీస్తున్నారని, రైతుల వద్ద బస్తకు రెండు లేదా నాలుగు రూపాయలు వసూలు చేస్తున్నారు.ఈ దోపిడీని అరికట్టాలని తెలిపారు. ఐకేపీ , పి ఏ సి ఎస్ , స్వచ్ఛంద సంస్థ సెంటర్స్ లల్లో కనీసం సౌకర్యాలు లేవని టెంట్, మంచినీళ్లు, మెడికల్ కిట్ తదితర వసతులుండాలని అన్నారు. అకాల వర్షాలకు తడవకుండా టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి అప్పులపాలై పంట పండిస్తున్నాడని, కనీస మద్దతు ధర లేక వ్యవసాయానికి దూరం అవుతున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షేభంలోకి నెట్టే మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతాంగం ఉద్యమించాలని అన్నారు.

# సీనియర్ సిటిజన్స్ యాక్ట్ ను పకడ్బందీగా అమలు చేయాలని ఆర్డీవో కు వినతి

**●సీనియర్ సిటిజన్స్ సమస్యలు పరిష్కారం కోసం ప్రజావాణిలో దరఖాస్తు.**

**● సానుకూలంగా స్పందించిన భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి.**



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట / మే 04 / అక్షరం న్యూస్ - : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి రెవెన్యూ అధికారి కార్యాలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మొట్టమొదటి దరఖాస్తు సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ సిటిజన్స్ యాక్ట్ -2007 ను పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్డీవో తీర్పును, ఆదేశాలను అమలు చేయని వారిపై పోలీసులు కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగలేక, కన్న కొడుకుల, కోడళ్ళ ఆదారణ కు నోచుకోక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సీనియర్ సిటిజన్స్ యాక్ట్ పై సమీక్షా సమావేశం నిర్వహించి, కేసులు పెండింగ్ లో లేకుండా చూడాలని ఆయన ఆర్డీవో కృష్ణారెడ్డి ని కోరారు. భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి తక్షణమే స్పందించి తప్పని సరిగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని, ఆర్డీవో ఆదేశాలు అమలు చేయని వారిపై మండల తహసీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ( ఎస్ హెచ్ ఓ)లకు పిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఆర్డీవో కార్యాలయం లో జరిగిన ప్రజావాణి లో మొట్టమొదటి దరఖాస్తును అందజేసిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ ను ఆర్డీవో కృష్ణారెడ్డి అభినందించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో భువనగిరి డీఏఓ రాధా, భువనగిరి తహసీల్దార్ జగన్, బీబీనగర్ తహసిల్దార్ శ్యాం సుందర్ రెడ్డి, డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ డాక్టర్ సుమన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం



రాజన్న సిరిసిల్ల/ ఇల్లంతకుంట / మే 4/ అక్షరం న్యూస్ :- ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో చౌడలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నేటి నుంచి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పురోహితులు పవన్ శర్మ, విఠల్ శర్మ మాట్లాడుతూ గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు కూడా కార్యక్రమంలో పాల్గొని, ధన రూపేణా, వస్తు రూపేణా, సేవ రూపేణా తమ వంతు సహకారం అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శృంగేరి పండితులు , యాదవ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతోందని వారు తెలిపారు.

# అగ్రానమిలో డాక్టరేట్ సాధించిన మీసాల శ్రీజ

రాజన్న సిరిసిల్ల/ ఇల్లంతకుంట/ మే 4/ అక్షరం న్యూస్ :- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన మీసాల శ్రీజ అగ్రికల్చర్ అగ్రానమిలో పిహెచ్డీ పట్టా పొందింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి 2021--2026 విద్యా సంవత్సరానికి గాను ఆమె డాక్టరేట్ పూర్తి చేసింది. డా. బి. పద్మజ మార్గదర్శకత్వంలో పరిశోధన చేసి, తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. పి. మురళి చేతుల మీదుగా పట్టా



అందుకుంది. ప్రస్తుతం తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో టీచింగ్ అసోసియేట్గా పనిచేస్తోంది. సాధారణ కుటుంబానికి చెందిన శ్రీజ సాధించిన ఈ విజయంపై బంధువులు, మిత్రులు, స్థానికులు అభినందనలు తెలిపారు.

# అంబులెన్స్ సేవలతో -- వందలాది ప్రాణాలకు రక్షణ







రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట/మే 2/అక్షరం న్యూస్:- ఇల్లంతకుంట మండలంలో కొనసాగుతున్న అంబులెన్స్ సేవలు ప్రజలకు ప్రాణాధారంగా నిలుస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందిస్తూ,సమయానికి వైద్య సహాయం అందించడం ద్వారా అనేక మంది ప్రాణాలను రక్షిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే, మొత్తంగా 1048 అత్యవసర కేసులకు అంబులెన్స్ సిబ్బంది స్పందించారు. వీటిలో గర్భిణీ మహిళల అత్యవసర కేసులు 160, రోడ్డు ప్రమాదాలు 150, శ్వాస సంబంధిత సమస్యలు 200, పాము మరియు కుక్క కాటు కేసులు 98, మెడికల్ ఎమర్జెన్సీలు 338, ఇతర కేసులు 102 ఉన్నాయి. ఈ కేసులన్నింటిలోనూ బాధితులను సకాలంలో ఆసుపత్రులకు తరలించడం ద్వారా చికిత్స అందించాంగలిగారు. అంబులెన్స్లలో ఆక్సిజన్, ప్రాథమిక ఔషధాలు, మానిటర్లు, ఇతర అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండటంతో, రోగులను ఆసుపత్రికి చేర్చేంత వరకు ప్రాథమిక చికిత్స అందించబడుతోంది. ఒక నిమిషం ఆలస్యం కూడా ప్రాణాంతకంగా మారే పరిస్థితుల్లో, ఈ సేవలు వేగంగా స్పందించి ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రత్యేకంగా 108 సేవలకు కాల్ చేసిన వెంటనే అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని బాధితులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. పారామెడికల్ సిబ్బంది, పైలెట్ సిబ్బంది తమ సేవల ద్వారా మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు. ఒత్తిడితో కూడుకున్న పరిస్థితుల్లో కూడా వారు బాధితులను ఆదుకోవడంలో ఎలాంటి వెనుకంజ వేయడం లేదు. ఈ అంబులెన్స్ సేవల వల్ల మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు మరింత చేరువయ్యాయ, అనేక కుటుంబాలు ప్రమాదాలు నుంచి బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో అంబులెన్స్ సిబ్బంది, సేవల నిర్వహణలో భాగమైన అధికారులకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఈ సేవలపై అవగాహన పెంపొందించడంలో యువకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని సిబ్బంది కోరుతున్నారు.అత్యవసర సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: అంబులెన్సు సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సిబ్బంది రాజశేఖర్, శ్రీకాంత్, పైలెట్స్ దినేష్ ,బాబు తక్షణ వైద్య సహాయం కోసం 24/7 అందుబాటులో ఉన్న మా అంబులెన్స్ సేవలు --- ఎక్కడ ఉన్నా, ఎంత దూరమైనా వేగంగా చేరుకుని ప్రాణాలను కాపాడటమే మా లక్ష్యం అని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

## పదో తరగతి ఉత్తీర్ణుల సన్మానం




రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట /మే 4 / అక్షరం న్యూస్ :- పెద్ద లింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కొట్టె రజిత, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి, వార్డు సభ్యులు బండారి రాని రవి, లింగంపల్లి అనిల్ కుమార్, ఉపాధ్యాయులు కొమ్ము రమేష్, రోండ్ల జగన్మోహన్ రెడ్డి, మంద పద్మలత, కొండ రమేష్, జోగుల పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రికి జనసేన పార్టీ సాయికుమార్ గౌడ్ లేఖ



జనసేన పార్టీ తరఫున, అర్హులైన నిరుపేద కుటుంబాల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుందని తెలియజేస్తున్నాము. ఈ సమస్యను మీరు అత్యంత ప్రాముఖ్యంగా తీసుకుని తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము.

ధన్యవాదాలు.

వినమ్రతతో,
జనసేన పార్టీ తరఫున

రంగారెడ్డి జిల్లా / శంకర్పల్లి / మే 5 / అక్షరం న్యూస్ -: తెలంగాణ వ్యాప్తంగా అనర్హులకి కేటాయించిన డబుల్ బెడ్రూమ్ కేటాయింపులని తక్షణమే నిలిపివేసి, పూర్తి పారదర్శక సర్వే నిర్వహించి అసలైన నిరుపేదలకి మాత్రమే ఈ డబుల్ బెడ్రూమ్ లని కేటాయించాలని జనసేన పార్టీ సాయికుమార్ గౌడ్ తన అవేదనని లేఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నేడు పంపడం జరిగింది.కేవలం తన స్వస్థలమైన శంకర్పల్లి మున్సిపల్ లోనే ఇన్ని అక్రమాలు జరిగితే పూర్తి తెలంగాణ వ్యాప్తంగా ఎంతటి అక్రమాలు జరిగి ఉంటాయో అనే తన అవేదనని సాయికుమార్ గౌడ్ తన లేఖ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తున్నామని చెప్పారు.త్వరలోనే మీడియా ముఖంగా శంకర్పల్లి ప్రతీ నిరుపేద గడపకి జనసేన పార్టీ తరపున వెళ్తామని సాయికుమార్ గౌడ్ ప్రకటించారు.

## శంకర్పల్లిలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



రంగారెడ్డి జిల్లా / శంకర్పల్లి / మే 5 / అక్షరం న్యూస్-:
శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో తెలంగాణ రక్షణ సేన యువ నాయకుడు కార్తీక్ రెడ్డి కుమార్తె పుట్టినరోజు వేడుకల కార్యక్రమానికి సోమవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆమె కుమారుడు ఆదిత్యతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన మహిళలు ఆమెతో సెల్ఫీలు దిగి ముచ్చటపడ్డారు. కల్వకుంట్ల కవితతో పాటు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పార్టీ అధ్యక్షులు రామిరెడ్డి వెంకటరెడ్డి, కప్పాటి పాండురంగారెడ్డి, మిట్టు, నాయకులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి మేగా రైతు మేళా2026కు రైతులకు ఆహ్వానం



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 04 / అక్షరం న్యూస్ -:
హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మేగా రైతు మేళా--2026 కార్యక్రమానికి మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ మేళా మే 5, 6, 7 తేదీలలో హనుమకొండ జిల్లా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త సాంకేతికతలు, అధిక దిగుబడులు సాధించే విధానాలపై నిపుణులు మార్గదర్శనం చేయనున్నారని చెప్పారు.అదనంగా సహజ వ్యవసాయం, పశుసంవర్ధక రంగానికి సంబంధించిన ప్రదర్శనలు,ప్రత్యక్ష క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించబడతాయని వివరించారు.ఇక రైతు పోటీలు నిర్వహించి ఉత్తమ రైతులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మేళాకు హాజరై తాజా వ్యవసాయ పరిజ్ఞానం పొందాలని వ్యవసాయ అధికారి పద్మ కోరారు.

## ముల్కనూర్లో బీజేపీ శ్రేణుల విజయోత్సాహ సంబరాలు



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 04 / అక్షరం న్యూస్ -:
ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎన్డీయే కూటమి సాధించిన విజయంతో ముల్కనూర్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సాహ సంబరాలు నిర్వహించారు.హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం సాయంత్రం ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్లో అధికారం చేపట్టడం, అలాగే అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో విజయం సాధించిన నేపథ్యంలో ఆనందాన్ని వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజలకు మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల్లో బీజేపీపై విశ్వాసం పెరుగుతోందని, ఇదే ఉత్సాహం కొనసాగితే రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, చిదురాల రమేష్, సర్పంచులు మాచర్ల కుమారస్వామి, బోయిన మహేష్, మండల నాయకులు రజిని మహేష్,జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్,దొంగల వేణు,దొంగల రాణా ప్రతాప్,బొజ్జపురి పృథ్వీరాజ్,సాయి తేజ,కంకర సదానంద, పయ్యావుల రాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ.



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి /మే 04 /అక్షరం న్యూస్ -:
ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం పరిధిలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యులు డాక్టర్ రుబీనా,డాక్టర్ రెహమాన్ ఆధ్వర్యంలోని వైద్య బృందం ఈ మేరకు అవగాహన కల్పించింది.ఈ సందర్భంగా సోమవారం మాణిక్యాపూర్ పీహెచ్సీ ఉపకేంద్రం ఆధ్వర్యంలో రత్నగిరి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండలో పని చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు.శరీరంలో నీటి లోపం ఏర్పడకుండా ఉండేందుకు ఓఆఓర్ఎస్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నీరసం, తల తిరగడం, వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని సేవించాలని సూచించారు.ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆశా కార్యకర్తలు భాగ్య, మేనక తెలిపారు.

## మార్నింగ్ వాక్కు వెళ్లిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి /మే 04 / అక్షరం న్యూస్ -:
మార్నింగ్ వాక్కు వెళ్లిన ఓ వ్యక్తి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములకనూరు గ్రామంలో చోటుచేసుకుంది.ముల్కనూర్గ్రామానికి చెందిన గంప రమేష్ (56) కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య వసంత, కుమారుడు గంప రోహిత్ ఉన్నారు.సోమవారం ఉదయం ప్రతిరోజులాగే మార్నింగ్ వాక్ కోసం రమేష్ ములకనూరు నుంచి కొత్తపల్లి హైవే రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటన స్థలంలోనే మృతి చెందారు.సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.మృతుడి కుమారుడు గంప రోహిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ములకనూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రమాదానికి కారణమైన వాహనం కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.ఈ ఘటనతో ములకనూరు గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## కార్మికుల పిల్లలకు వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

- కార్మికుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి.
- మందమర్రి ఏరియా జి.ఏం ఎన్. రాధాకృష్ణ



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 4/అక్షరం న్యూస్ -:
మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వేసవి క్రీడా శిబిరాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకే సంస్థ ఈ 25 రోజుల శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. నిపుణులైన కోచ్లతో శిక్షణ ఇప్పించి, క్రీడాకారుల శారీరక దృఢత్వానికి సంస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు.
ఈ వేసవి శిబిరంలో భాగంగా వివిధ మైదానాల్లో కింది విధంగా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయన్నారు. మందమర్రి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో వాలీబాల్ మరియు ఫుట్బాల్ క్రీడల్లో 45 మంది విద్యార్థులు. రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం: బాస్కెట్బాల్ మరియు అథ్లెటిక్స్ విభాగాల్లో 45 మంది విద్యార్థులు. సోమగూడెం భరత్ కాలనీ గ్రౌండ్: ఫుట్బాల్ మరియు వాలీబాల్ క్రీడల్లో 45 మంది విద్యార్థులు. బెల్లంపల్లి ఏ.ఎం.సి--02 గ్రౌండ్: ఫుట్బాల్ శిక్షణలో 25 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ శిబిరం మొత్తం 25 రోజుల పాటు 160 మంది విద్యార్థులకు శిక్షణ కొనసాగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్.ఓ. టూ .జీ.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, డబ్ల్యూ పి ఎస్ అండ్ జిఏ చీఫ్ కోఆర్డినేటర్,డీ.జీ.ఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, సమన్వయకర్త సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, ఇతర అధికారులు, యూనియన్ ప్రతినిధులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో యువకుడు మృతి



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 4/ అక్షరం న్యూస్ –:
మందమర్రి పట్టణంలోని శాంతినగర్ గ్యారేజ్ లైన్‌కు చెందిన బండవరం ప్రశాంత్ (30) సోమవారం ఎండదెబ్బ తగలడంతో ఇంట్లోనే మృతి చెందాడు.మృతుడు ప్రశాంత్‌కు భార్యతో పాటు ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు. పిల్లలు చిన్నారులు కావడంతో ఈ ఘటన అందరినీ కలిచివేస్తోంది. మృతుడు మందమర్రి మండలం మామిడిగుడెం అంజనేయ స్వామి ఆలయ పూజారిగా కొనసాగుతున్నడు. మృతుని కుటుంబంలో తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ప్రశాంత్ ఆకస్మిక మృతి బంధువులు, స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇటీవల పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా ఈ ఘటన జరిగినట్లు భావిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

# స్విమ్మింగ్ పూల్ లను తనిఖీ చేసిన డీ.జీ.ఎం పర్సనల్ అశోక్



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 4/ అక్షరం న్యూస్ –:
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్ సోమవారం స్థానిక స్విమ్మింగ్ పూల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్విమ్మింగ్ పూల్ వద్ద ఉన్న వసతులను, నీటి శుద్ధీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు.అనంతరం స్విమ్మింగ్ కోచ్‌లకు మరియు ఈత నేర్చుకుంటున్న వారికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్విమ్మింగ్ పూల్ వద్ద నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈత నేర్చుకునే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోచ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈత నేర్చుకునే వారు మరియు సందర్శకుల భద్రత విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించరాదని, కోచ్‌లు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.పూల్ పరిసరాల్లో క్రమశిక్షణను పాటించాలని, శిక్షణ పొందుతున్న వారు కోచ్‌ల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, పూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారుల సంస్థ నూతన భవనాన్ని ప్రారంభించిన చైర్మన్ రాజేశ్వరరావు



చిగురుమామిడి /మే 04: అక్షరం న్యూస్
చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామంలో కరీంనగర్ డైరీ అనుబంధ సంస్థ పాల ఉత్పత్తిదారుల సంస్థ నూతన భవన ప్రారంభోత్సవాన్ని, కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు,నవాబుపేట పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్,పాడి రైతులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ..పాడి రైతులు ప్రయివేట్ డైరీలను నమ్మి మోసపోవద్దనీ ప్రయివేట్ యాజమాన్యాలు రైతు సంక్షేమాన్ని గురించి పట్టించుకోవన్నారు.వారు కేవలం ఆర్థికాభివృద్ధి దిశగా మాత్రమే కొనసాగుతారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నేడు కరీంనగర్ డైరీ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారుల మన్నలను పొందుతూ అగ్రస్థానంలో కొనసాగుతుందన్నారు.రైతుల సంక్షేమం కోసం దూరదృష్టితో ఆలోచిస్తూనడుస్తుందన్నారు.గ్రామంలో పాల ఉత్పత్తిదారుల అనుబంధ సంస్థ 1990లో ప్రారంభించి పాడి రైతుల సహకారంతో నేటి వరకు కొనసాగుతుందన్నారు.కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్థ పాడి రైతులకు సంక్షేమ కార్యక్రమాలు కళ్యాణమస్తు,పాడి రైతు భరోసా పథకం,రైతు పిల్లలకు స్కాలర్షిప్,పశుగ్రాసం పారితోషకం,పాల నిధి వంటి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.కాబట్టి పాల ఉత్పత్తిదారులు ప్రయివేటు డైరీలను ఆశ్రయించి నష్టపోవద్దని సూచించారు.కరీంనగర్ డైరీ లిమిటెడ్ సంస్థ పాల ఉత్పత్తిదారుల అందరి సహకారంతో కొనసాగుతున్న సంస్థ అన్నారు.ఈ కార్యక్రమంలో డైరీ బోర్డు డైరెక్టర్ అంతం సత్యనారాయణరెడ్డి, మేనేజర్ హుస్నాబాద్ ఎం. సి. సి.చింతపూల నాగయ్య,పిఅండ్ఐ కె శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు,రూట్ సూపర్వైజర్ సీత రవి, అగ్రహారం మేనేజర్ రవీందర్,వెటర్నరీ అసిస్టెంట్ సురేష్,బిఎస్పీ నియోజకవర్గ నాయకుడు బోయిని బాబు,ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సతీష్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోయిని విజయ్ కుమార్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యరాయ్‌తో డేటింగ్‌లో సుతారియా

బాలీవుడ్ లో ఇప్పుడు సినిమాల కంటే స్టార్ల వ్యక్తిగత జీవితాల చుట్టూనే ఎక్కువగా వార్తలు నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా హీరోహీరోయిన్ల డేటింగ్‌కు సంబంధించి, ఏ చిన్న టాపిక్ వచ్చినా.. అది సెన్సేషన్‌గా మారుతోంది. గతంలో ఇలాంటి డేటింగ్ వ్యవహారాల అనంతరం సెలబ్రిటీలు కొందరు మ్యారేజ్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఇలాంటి విషయాలు కామన్‌గా మారిపోరాయి. ఇప్పుడీ కామన్ పాయింట్‌లోకి మరో కొత్త జంట వచ్చి చేరారు. 'ఆషికీ2', 'ఓకే జాను' చిత్రాల ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్.. 'తడప్', 'హీరోపంతి 2' ఫేమ్ తారా సుతారియా డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా సర్కిల్స్‌లో వార్తలు సెన్సేషన్‌గా మారాయి. బాలీవుడ్‌లోని ప్రధాన మీడియా సంస్థలు వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని అధికారికంగా ధృవీకరించడంతో.. సోషల్ మీడియాలో వారిద్దరి గురించే డిస్కషన్ నడుస్తోంది.

# బీజేపీనాయకుల సంబరాలు



చిగురుమామిడి/మే 04 ,అక్షరం న్యూస్
ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో సోమవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో మూడు అస్సాం, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి ఎన్ డి ఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా బిజెపి చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. దేశంలో బీజేపీ పార్టీ మరియు ఎన్డీఏ కూటమి ఎదురు లేని శక్తిగా ఎదుగుతుందని పశ్చిమబెంగాల్ లాంటి రాష్ట్రాలలో కూడా అక్కడి ప్రజలు బీజేపీ పార్టీకి పట్టం కట్టడం హర్షించ దగ్గ విషయమని ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా మరియు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నభిన్ మార్గదర్శకం లో ఈ మూడు రాష్ట్రాల్లో గెలుపొందడం జరిగిందని రానున్న రోజుల్లో తెలంగాణ లో కూడా అధికారం లోకి వస్తామని కార్యకర్తలకు ఈ ఫలితాల ద్వారా నమ్మకం కలిగిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, ముంజ చంద్రయ్య, కంది శంకర్, భీమర లక్ష్మన్, బుర్ర శ్రీనివాస్ ,గందే చిరంజీవి, శ్రీమూర్తి సతీష్, నక్క రాజేందర్, దొంత కర్ణకార్ నదిగొట్టు కిరణ్ పేసారి హరీష్ శ్యమకూర్ మోహన్ రెడ్డి శ్యముకూర శేఖర్ రెడ్డి గుళ్ళ రాజు ఎన్నం సంతోష్ బారిగేలా మోహన్ నిమ్మ రమాకాంత్ రెడ్డి కయ్యం రజనీకాంత్ గాజుల నరేందర్ రెడ్డి ,బొల్లి రమేష్ , అప్పల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే, ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**సర్పంచు ఉపసర్పంచ్**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 /తల్లాడ (అక్షరం న్యూస్)
గోపాలపేట గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉపాధి కూలీలను సర్పంచ్ తాళ్ల సుధారాణి వెంకట్ మరియు ఉప సర్పంచ్ శనక్కాయల సత్యనారాయణ కార్యదర్శి ఉషారాణి ఈజీఎస్ మేడం అరుంధతి గారు మరియు ఫీల్డ్ ఆఫీసర్ గ్రామపంచాయతీ సిబ్బంది ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి వారికే ఓ ఆర్ ఎస్ మరియు కూలింగ్ వాటర్ క్యాన్లను సప్లై చేశారు.

# విద్యార్థులను అభినందించిన సర్పంచ్ సతీష్



ఓదెల/పెద్దపల్లి మే 04(అక్షరం న్యూస్ ). పదవ తరగతి పాసైన విద్యార్థులకు అభినందించిన ఓదెల సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ సోమవారం ఉన్నత పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసిన అనంతరం విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారుఓదెల ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో హ్యాట్రిక్ 100% ఉత్తీర్ణతజడ్.పి. హెచ్ ఎస్ ఓదెల పాఠశాలలో వి.పద్మ ప్రధాన ఉపాధ్యాయులు రాలి అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ హాజరై.ఈ విద్యా సంవత్సరం జడ్.పి.హెచ్.ఎస్ ఓదెలలో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత పొందినారు. గత రెండు సంవత్సరాల నుండి 100% ఉత్తీర్ణత సాధించటం తో పాటు ఈ సంవత్సరం కూడా 100% ఉత్తీర్ణతతో హ్యాట్రిక్ విజయం సాధించారు. ఈ విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ముంజాల తరుణ్ 532 ప్రథమ స్థానం, వి అఖిల్ రెండవ స్థానం, ఎం.భాగ్యలక్ష్మి మూడో స్థానం సాధించారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ లో కూడా ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులే జూనియర్ కాలేజీలో మంద సాహితి 953, అక్షిత ఫస్ట్ ఇయర్ 425 మార్కులతో మంచి ప్రతిభను చూపించారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంతకుముందు టెన్త్ విద్యార్థుల వలె మీరు కూడా ఇంటర్మీడియట్లో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని తెలియజేసినారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా ఇంటర్మీడియట్ లో కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వరలు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓదెలలో బిజెపి శ్రేణుల సంబరాలు



ఓదెల/ పెద్దపల్లి మే04(అక్షరం న్యూస్)
దేశంలో సోమవారం ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో అస్సాం వెస్ట్ బెంగాల్ పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ వెస్ట్ బెంగాల్లో అస్సాంలో పుదుచ్చేరిలో ఏవిధంగా నైతే పార్టీని కార్యకర్తలు , దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముందుండి యొక్క విజయాన్ని చేకూర్చినట్టుగానే రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కార్యకర్తలు నాయకులు కలిసి ఈ యొక్క రాష్ట్రంలో కాషాయ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు అట్లాగే కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలు మర్చిపోలేదని దేశంలో ఈ ఎన్నికలు చూసుకుంటే కాంగ్రెస్ ముక్త భారత్ ఎంతో దూరంలో లేదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# మీపిల్లలను మా బడికి పంపియండి





ఓదెల/పెద్దపల్లి మే04(అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని కనగర్తి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సోమవారం "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటికి పోయి మీ పిల్లలను మా బడికి పంపియండి ప్రయోజకులను చేసి చూపిస్తాం తల్లిదండ్రులు కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని. ప్రభుత్వ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా ఇంగ్లీష్ మీడియంలో సులభంగా అర్థమయ్యే విధంగా ప్రత్యేక బోధన అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, రెండు జతల యూనిఫాంలు, పౌష్టికాహారం అందిస్తున్నామని వివరించారు.ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో బడి బాట ర్యాలీ నిర్వహించి విద్య ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు తో పాటు తదితరులు పాల్గొన్నారు

# రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలి

**● సర్పంచ్ ఆరూరి సరిత**




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మే 04: రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని, అలాగే భూమి సారంను బట్టి పంట మార్పిడి చేసుకోవాలని సర్పంచ్ అరూరి సరిత అన్నారు. మండలంలోని మాదారం రైతు వేదికలో సోమవారం జరిగిన రైతు వారోత్సవ కార్యక్రమానికి సర్పంచ్ అరూరి సరిత హాజరై మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఏరువులను వాడి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందాలని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల్నే శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణాధికారి సౌజన్య, రైతులు రేసు కుమార్. దుంపలపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**● మాజీ మంత్రి పొన్నాలలక్ష్మయ్య**



జనగామ జిల్లా/రఘునాధపల్లి,/( అక్షరం న్యూస్) మే 04: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఈ నెల 6న (బుధవారం) వరంగల్లో జరిగే రైతు బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జీ వై.కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్, యాకయ్య, సుజన్ కుమర్, బండి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కల్కి-2 షూటింగ్‌లో ప్రభాస్ చేరిక

ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898 -2' ఫ్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# కోడూర్ లోఅంగరంగ వైభవంగా బీరప్ప కళ్యాణం

- హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జనగామ మున్సిపల్ చైర్మన్ బాలమణి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 04: మండలంలోని కోడూరులో నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయం ఆవరణలో బీరప్ప- కామరాతి కళ్యాణోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలో మొట్ట మొదటిసారి జరుగుతున్న బీరప్ప కాళ్యాణ మహోత్సవానికి హాజరైన బంధువులతో గ్రామంతో పాటు ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది..బీర్లవారి క దలు.. పోలి చల్లడంతో ఆలయం ఆవరణలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది...దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. క రుమల ఆదాద్య దైవం బీరప్ప కళ్యాణ మహోత్సవం సందర్భంగా మహిళలు కొత్త వస్త్రాలు ధరించి బోనాలతో మొక్కులు చెల్లించుకొని భక్తి భావాన్ని చాటుకున్నారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో కురుమ కుల పెద్దమనుష్యులు కర్రె రాములు, గొరిగె యాదగిరి, జోగు గట్టయ్య, మంగ సోమయ్య, సానిక ఉపేందర్, గొరిగె భాస్కర్, వెంకన్న, చంద్రయ్య. భూష కుమార్. రేగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు మధుసూదన్ ధన్యజీవి

- సంతాప సభలో రాంనారాయణ




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)

ఖమ్మం : జర్నలిస్టుగా సుదీర్ఘ కాలం సేవలందించిన సీనియర్ జర్నలిస్టు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ముఖ్య సమాచార అధికారి మారబోయిన మధుసూదన్ ధన్యజీవి అని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ తెలిపారు. అందరికీ తలలో నాలుకలా వ్యవహరిస్తూ మధుసూదన్ వ్యవహరించారన్నారు. ఇటీవల మృతి చెందిన మారబోయిన మధుసూదన్ సంతాప సభ సోమవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగింది. టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు మధుసూదన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో రాంనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో దశాబ్ద కాలం పాటు మధుసూదన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధిగా విశిష్ట సేవలు అందించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వార్తల ద్వారా కృషి చేశారన్నారు. ఖమ్మంజిల్లా జర్నలిస్టు సమాజంతో మమేకమైన మధుసూదన్ ఎందరికో ఆత్మీయుడిగా ఉన్నారన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర నాయకునిగా నల్గొండ జిల్లా కార్యదర్శిగా పనిచేసి యూనియన్ బలోపేతం కోసం కృషి చేశారని రాంనారాయణ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ముఖ్య సమాచార అధికారిగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన సఫలీకృతులయ్యారన్నారు. జర్నలిస్టులు వృత్తి బాధ్యతలతో పాటు కుటుంబం, ఆరోగ్య విషయాలపై దృష్టిసారించాలని రాంనారాయణ కోరారు. ఈ సభలో ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, -యూనియన్ నాయకులు ఎస్కె మోహినుద్దీన్, వై. మాధవరావు, టిజెఎఫ్ నాయకులు గుద్దెటి రమేష్బాబు ప్రసంగించగా జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి ఎన్. జనార్ధనాచారి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సొంత కథతో సిద్ధం అవుతున్న రామ్

దేవదాసుతో వెండితెరకు పరిచయమైన రామ్ తన ఎనర్జీతో, డ్యాన్సతో, యాక్టింగ్తో టాలీవుడ్ను ఊపేశాడు. లవర్ బాయ్గా అమ్మాయిల మనసు గెలిచిన రామ్, ఇస్మార్ట్ శంకర్ తో మాస్ బాక్సాఫీస్ను షేక్ చేశాడు. కానీ, గడిచిన కొంతకాలంగా రామ్ కెరీర్ ఒక విచిత్రమైన సందిగ్ధంలో పడింది. వరుస ప్లాపులు.. అంచనాలు తప్పిన లెక్కలు. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రామ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్. రామ్ కెరీర్ను ఒకసారి గమనిస్తే.. అటు క్లాస్ సినిమాలతో పాటు, మాస్ సినిమాలతోనూ సత్తా చాటుకున్నారు. ఇక కరోనా కు ముందు వచ్చిన ఇస్మార్ట్ శంకర్ రామ్ కెరీర్లో బి÷-గగెస్ట్ మైల్స్టోన్గా నిలిచింది. పూరీ జగన్నాథ్ మార్క్ మేనరిజమ్స్తో రామ్ ఊరమాస్ అవతారంలో అదరగొట్టాడు. కానీ ఆ తర్వాత వచ్చిన రెడ్, ది వారియర్, స్కంద, చివరకు డబుల్ ఇస్మార్ట్ కూడా ఆ మ్యాజిక్ను రిపీట్ చేయలేకపోయాయి. రీసెంట్ మూవీ ఆంధ్రా కింగ్ కథ పరంగా బాగుందని ప్రశంసలు దక్కించుకున్నా, కమర్షియల్గా రామ్కు కావాల్సిన పెద్ద బ్రేక్ ఇవ్వలేకపోయింది. దీంతో రామ్ తన కెరీర్ పట్ల పూర్తిస్థాయి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఒక హీరో వరుస ప్లాపుల్లో ఉంటే కొత్త దర్శకుల కోసం వెతుకుతారు. కానీ రామ్ ఆలోచన డిఫరెంట్గా ఉంది. తన బలాలు ఏంటి? బలహీనతలు ఏంటి? అనేది ఒక నటుడిగా తనకన్నా బాగా ఇంకెవరికి తెలుస్తుంది అనుకున్నాడట. అందుకే తన తదుపరి సినిమాకు తానే కథను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. మొదట కథ ఇచ్చి వేరే దర్శకుడితో చేయిద్దాం అనుకున్నా, చివరి నిమిషంలో మనసు మార్చుకుని మెగాఫోన్ పట్టాలని డిసైడ్ అయ్యాడట. సినిమాల ఎంపికలోనూ, మేకింగ్ ప్రాసెస్లోనూ రామ్ ఎప్పుడూ యాక్టివ్గా ఉంటారు. ఇప్పుడు అదే అనుభవంతో తన సొంత బ్యానర్ స్రవంతి మూవీస్ లో ఈ భారీ ప్రాజెక్టును తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే టాలీవుడ్లో అడవి శేష్, విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోస్ తమ సొంత కథలతో సక్సెస్ అవుతున్నారు. ఇప్పుడు రామ్ కూడా అదే బాటలో ప్రయాణించి తన ఫేట్ను మార్చుకోవాలని చూస్తున్నారు.

# మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- వర్షాలను దృష్టిలో ఉంచుకొని ..
- ఖమ్మం, మద్దులపల్లి, వైరా, వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి చేయాలి. .
- ట్రాక్టర్లు తో బస్తాలు తరలింపు కి అవకాశం ఇవ్వాలి ..
- వ్యవసాయ అధికారులు కొనుగోలు సిబ్బంది అందుబాటులో ఉండాలి .
- కొనుగోలు కేంద్రాల్లో అవినీతి పై చర్యలు తీసుకోవాలి ..
- కౌలు రైతులకుఌూ సమస్యలు పరిష్కారం చేయాలి ..
- వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు ఉండి మార్క్ ఫెడ్ జాబితాలో పేర్లు మిస్ అయిన రైతుల నుంచి మొక్కజొన్న కొనుగోలు చేయాలి ..
- ధాన్యం కొనుగోలు 126 తిరస్కరణ, మిల్లర్లు, తరగు అంశాలు పరిష్కారం చేయాలి
- రైతు సంఘాల సంయుక్త ప్రదర్శన కలెక్టర్ కి వినతి...
- కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)

ఖమ్మం:- మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి మరోవైపు వాతావరణ మార్పులు మూలం గా అకాల వర్షాలకు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్న రైతులు సమస్యలు పై సోమవారం రైతు సంఘాలు జిల్లా పరిషత్ నుంచి నూతన కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి నూతన కలెక్టర్ దివాకర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండ్డపాట్టి రమేష్ అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్, బిఆర్ ఎస్ రైతు విభాగం జిల్లా నాయకులు బంకా మల్లయ్య ఖమ్మం జిల్లా లో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదురు కుంటున్న సమస్యలు ను వివరించారు. ఖమ్మం జిల్లా లో రబీ సీజన్లో సుమారు రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న, రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు అయింది అని పంట దిగుబడి ఆశాజనకంగా ఉంది అని తెలిపారు . కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఆలస్యం అవడం,కనీస సౌకర్యాలు కల్పించకపోవడం , గన్ని సంచులు లారీలు అవసరమైన మేరకు సరఫరా లేకపోవడం , దిగుమతి ఆలస్యం పేరుతో అదనపు వసూలు , కొన్ని కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది చేతివాటం వలన రైతులు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారు అని వివరించారు.వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు ఉండి మార్క్ ఫెడ్ జాబితాలో రైతుల పేర్లు కన్పించడం లేదని, కౌలు రైతులకు ఆన్లైన్ చేయకపోవడం వల్ల మొక్కజొన్న కొనుగోలు తీవ్ర జాప్యం జరుగుతుంది అని వివరించారు. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలంటే ఖమ్మం వ్యవసాయ మార్కెట్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్లో, వైరా వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి చేయాలి అని సూచించారు, రైతులు తమ ట్రాక్టర్లు ద్వారా దిగుమతి సెంటర్స్ కి మొక్కజొన్న బస్తాలు తరలింపు కి అవకాశం ఇవ్వాలి అని కోరారు. శనివారం , ఆదివారం కురిసిన వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని కొనుగోలు కేంద్రాల్లో రైతుల పంట ఉత్పత్తులు అకాల వర్షాలకు తడవకుండా పట్టాలు అవసరమైన మేరకు సరఫరా చేయాలి అని కోరారు, లారీలు దిగుమతి ఆలస్యం పేరుతో రైతులపై క్వింటాళ్ల కు వంద రూపాయలు భారం పడుతుందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ మార్కెట్లో దిగుమతి అవకాశం ఇవ్వడం ద్వారా రైతులు తమ స్వంత ట్రాక్టర్లు ద్వారా బస్తాలు తరలింపు కు అవకాశం ఇవ్వాలి అని సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 126 తిరస్కరణ మిల్లర్లు తరగు అంశాలు పరిష్కారం చేయాలి అని కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ రైతు ప్రతినిధులు లేవనెతిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను పూర్తిగా ఆలకించి ఈ రోజు నుండి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి కి అవకాశం ఇస్తున్నాం అని, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్లో కూడా దిగుమతి చేస్తామని , వరి ధాన్యం కొనుగోలు కూడా వేగవంతం చేస్తామని, ట్రాక్టర్లు ద్వారా బస్తాలు తరలింపు అవకాశం పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు, ఆవుల వెంకటేశ్వర్లు ,ఎస్ కె మీరా దుగ్గి కృష్ణ, తాళ్ళపల్లి కృష్ణ ప్రతాపనేని వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి పుచ్చాకాయల సుధాకర్,కొమ్మగంటి నాగేశ్వరరావు, ఎస్ కె ఖాసిం, పాశం అప్పారావు,కుసుపూడి మధు, గుర్రం కృష్ణయ్య, గద్దల పెట్టయ్య, మెకపోతుల శ్రీనివాసరావు , లక్ష్మణ్, చెరుకూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బుగ్గవాగు చెక్ డ్యాం సవరించిన అంచనాలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్







- సీఎం రేవంత్, మంత్రి మండలికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు..
- కామేపల్లి, రఘునాథపాలెం మండలాలకు మహర్దశ..
- బుగ్గవాగు ఎడమ వరద కాలువతో రఘునాథపాలెం మండలం సస్యశ్యామలం..
- రూ.88.42 కోట్లకు సవరించిన ప్రతిపాదనకు కేబినేట్ అనుమతి..
- మంత్రి తుమ్మల పట్టుదలతో ఖమ్మం రైతులకు సాగునీటి భరోసా..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాలో సాగునీటి రంగానికి బలాన్నిచ్చే




బుగ్గవాగు ఎడమ వరద కాలువ పనుల సవరించిన అంచనాలకు రాష్ట్ర క్యాబినెట్ ఈ రోజు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రిమండలికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు అమలుతో కామేపల్లి, రఘునాథపాలెం మండలాల్లో వ్యవసాయ రంగానికి నూతన దశ ప్రారంభమవుతుంది.బుగ్గవాగు ఆనకట్ట నుంచి ఎడమ వరద కాలువ, బ్రాంచ్ కాలువల నిర్మాణం, అనుబంధ సివిల్ పనుల కోసం మొత్తం రూ. 88.42 కోట్ల సవరించిన పరిపాలనా అనుమతికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రారంభ అంచనా రూ. 39.21 కోట్లుగా ఉన్నప్పటికీ, ప్రాజెక్టు రూపకల్పనలో సాంకేతిక మార్పులు, ఆధునికీకరణ కారణంగా వ్యయం పెరిగింది. తాజా అంచనాల ప్రకారం పనుల ఖర్చు రూ. 53.29 కోట్లు, పన్నులు రూ. 21.23 కోట్లు, భూసేకరణకు రూ. 10.71 కోట్లు, ఇతర వ్యయాలకు రూ. 3.19 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టు అమలుతో కామేపల్లి, రఘునాథపాలెం మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 31 చెరువులను వరద నీటితో నింపే అవకాశం లభిస్తుంది. దాదాపు 2,866 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుండటంతో, రైతులకు నిత్య సాగునీటి భరోసా కలుగుతుంది. ఇది వ్యవసాయ ఉత్పాదకత పెంపుకు, రైతుల ఆదాయ వృద్ధికి దోహదం చేయనుంది.

గతంలో భూసేకరణ సమస్యలు, రైతుల అభ్యంతరాల కారణంగా ఈ పనులు నిలిచిపోయిన నేపథ్యంలో, మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో ప్రాజెక్టు రూపకల్పనలో కీలక మార్పులు చేశారు. ఓపెన్ కాలువ తవ్వకానికి బదులుగా భూగర్భ పైపులైన్ (గ్రావిటీ మెయిన్) విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా భూసేకరణ అవసరం 232 ఎకరాల నుంచి కేవలం 51 ఎకరాలకు తగ్గింది. దీంతో రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రాజెక్టు అమలు సాధ్యమవుతోంది. ఈ కాలువ పనులు చేపట్టడం వలన నూతనంగా కామేపల్లి మండలంలో 23 చెరువులు, రఘునాథపాలెం మండలంలో 8 చెరువులను ఈ కాలువ ద్వారా వరద నీటితో నింపి, రైతులకు సాగునీటిని అందించవచ్చు. ప్రస్తుతం రఘునాథపాలెం మండలంలోని చెరువులకు మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందుతున్నప్పటికీ, ఎత్తిపోతల కోసం ప్రభుత్వానికి విద్యుత్ ఖర్చు భరించాల్సి వస్తుంది. బుగ్గవాగు ఎడమ కాలువ పూర్తయిన తర్వాత, గ్రావిటీ విధానంలోనే నీరు సరఫరా అవ్వడం వల్ల విద్యుత్ వినియోగం పూర్తిగా తగ్గి, ప్రభుత్వానికి గణనీయమైన ఆర్థిక ఆదా కలుగుతుంది. ఈ ప్రాజెక్టు అమలుతో కామేపల్లి మండలంలోని 23 చెరువులు, రఘునాథపాలెం మండలంలోని 8 చెరువులు మరియు మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా నింపబడే చెరువులు నింపబడుతూ, రఘునాథపాలెం మండలం మొత్తం ప్రాంతం సస్యశ్యామలం వైపు దూసుకెళ్లనుంది. దీని ఫలితంగా పంటల విస్తీర్ణం పెరగడం, పంటల వైవిధ్యం పెరగడం, రైతుల జీవన ప్రమాణాలు మరియు ఆర్థిక పరిస్థితులు మెరుగుపడడం వంటి అనేక ప్రయోజనాలు కలగనున్నాయి. ఈ ప్రాజెక్టు అమలులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. క్యాబినెట్ ఆమోదంతో పనులు వేగవంతం కానుండగా, ఖమ్మం జిల్లాలో సాగునీటి వనరులు మరింత బలోపేతం కావడంతో పాటు రఘునాథపాలెం మండలం సస్యశ్యామలంగా మారే దిశగా కీలక అడుగు పడినట్లైంది.



# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన డీసీసీ ఉపాధ్యక్షుడు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మే 04: కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా రెండవ సారి నియమితులైన మాజీ జడ్పీటీసీ లిం గాల జగదీష్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జగదీష్ చందర్ రెడ్డికి కడియం శ్రీహరి స్వయంగా స్వీటు తినిపించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొనాసి క్రాంతి కుమార్, లింగాజీ, నామాల బుచ్చయ్య, మేకల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో జోరుగా రైతు వారోత్సవాలు




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 /తల్లాడ (అక్షరం న్యూస్)

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తల్లాడ మండలంలోని ఎనిమిది రైతు వేదికలలో సోమవారం రైతు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ మరియు ఖమ్మం భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి బి.ప్రకాష్ కుర్నవల్లి గ్రామంలో రైతువేదిక నందు పాల్గొని భూసార పరీక్ష విధానము, ఎరువుల సమతుల్యత మరియు నానో ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు.ఈ సందర్భంగా రైతులకు పంటల వారీగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ, నీటి నిర్వహణ, పంటల మార్పిడి (జతీశీజూ ణఱజవతీంఱటఱషఎఱశీఅ), పచ్చి రొట్ట పంటల ప్రాధాన్యత గురించి కూడా వివరించడం జరిగింది. అలాగే సమయానుకూలంగా పంటల పరిశీలన చేయడం ద్వారా తెగుళ్లు, పురుగులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని దీని వల్ల పోషకాల లోపాలను గుర్తించి తద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించవచ్చని తెలపడం జరిగింది. ప్రభుత్వం రెవెన్యూ గ్రామానికి ఒక సాయిల్ వాలెంటర్లను నియమించిందని వీరి ద్వారా గ్రామంలోని రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి తద్వారా వచ్చిన భూసార పరీక్ష కార్డు ద్వారా పోషక లోపాలను గుర్తించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ముఖ్యంగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ మరియు జీవన ఎరువుల వైపు రైతులు ఆలోచించాలని, సహజసిద్ధమైన వ్యవసాయం ద్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని చెప్పారు. సరైన పద్ధతిలో సరైన మోతాదులో సరైన సమయంలో ఎరువులు యాజమాన్యం పాటిస్తే చాలావరకు తెగుళ్ల మరియు పురుగుల బెడద ఉండదని వివరించారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాలో ఎంతో లాభదాయకంగా ఉంటుందని, ఇది నేరుగా పత్రాలపై పడి పత్ర రంధ్రాల ద్వారా అమోనికల్ నైట్రేట్ రూపం నుంచి నైట్రేట్ రూపంలోకి మారి మొక్క అంతటికి సుమారు 80% వరకు లభ్యమవుతుందని తెలిపారు. అలాగే ఇది వాతావరణానికి హానికరం కాదని వివరించారు.అలాగే రైతు సోదరులందరూ ఎరువుల నియంత్రణ పాటిస్తూ ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని, ఇది మానవాళి మనుగడకు ఎంతో అవసరమని చెప్పారు. అవసరానికి మించి ఒకే విడతలో ఎరువుల వాడకము చేయకూడదని, విడతల వారీగా వాడడం వల్ల మొక్కలు సమతుల్యంగా పెరుగుతాయని తెలిపారు.రైతులందరూ సమగ్ర ఎరువుల యాజమాన్యం, పోషకాల సమతుల్యత, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి సరైన యాజమాన్యం పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కుర్నవల్లి సర్పంచ్ శ్రీమతి ఎక్కిరాల శేషమ్మ మరియు ఉపసర్పంచ్ ఇనపనూరి సుహాసిని మరియు రైతులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్, టీవీకే విజయం పట్ల హర్షం

- వ్యక్తం చేసిన..
- వైరా మున్సిపల్ తొలి వైస్
- చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4/ వైరా (అక్షరం న్యూస్)

కేరళ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించటం మరియు తమిళనాడు ఎన్నికల్లో టీవీకే పార్టీ విజయం సాధించడం పట్ల వైరా మునిసిపల్ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు హర్షం ప్రకటించారు తమిళనాడు ఎన్నికల్లో విజయ్ దళపతి టీవీకే పార్టీని స్థాపించిన కొద్ది నెలల్లోనే అధికారాన్ని కైవసం చేసుకుని అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొని భారతదేశ రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించడం అభినందనీయమని నూతన రాజకీయ సామాజిక శక్తులకు యువతకు స్ఫూర్తిదాయకమని ముళ్ళపాటి అన్నారు తమిళనాడులో టీవీకే విజయ్ ప్రజలకు మంచి పాలన సామాజిక న్యాయం అందిస్తారని ఆకాంక్షించారు .

# పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి




- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలి..
- రాష్ట్ర మంత్రులు హైదరాబాద్ నుండి నిర్వహించిన వీసీలో ఖమ్మం కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4( అక్షరం న్యూస్)

పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రులు మాట్లాడుతూలి పిపిసి కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వరిని తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపు,వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించిలి ఎఫ్ఏక్యూ వరి తక్షణమే లిఫ్టింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి ఆలస్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా అవసరానికి అనుగుణంగా నిల్వలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రైతులు గన్నీ బ్యాగులు తీసుకువస్తే వాటికి కూడా ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందనే విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాకు 49 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా అవసరాలకు ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి పిపిసి కేంద్రంలో అవసరమైన నిల్వలు తప్పని సరిగా ఉండాలని ఆదేశించారు.హమాలీల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ట్రక్ షీట్లు సమయానికి జెనరేట్ చేయాలని, వరి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ట్రాక్టర్, హమాలి చార్జీలపై పిపిసి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ శ్రీనివాస్,డిఆర్డిఓ శ్రీరామ్, డిసిఓ, ఆర్టీఓ, వ్యవసాయ, మార్కెటింగ్, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం



పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి మే 4. ప్రముఖ బీసీ నాయకులు బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యం. తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీష్ గౌడ్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ రఘుపతి రెడ్డి బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.మియాపూర్ న్యూ కాలనీ శివాలయం దేవాలయం ఆర్టిసి బస్ స్టాప్ దగ్గర ముఖ్య కూడలి బస్ స్టాప్ దగ్గరలో కాంగ్రెస్ నాయకులు బిసి ఉపాధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం స్థాపించడం జరిగింది. మండుటెండలో ప్రజల దాహార్తి తీర్చడానికి ముఖ్యంగా బస్టాండ్ లో ఉన్న ప్రజల కోసం చలివేంద్రమును స్థాపించడం జరిగింది, ప్రారంభించడానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ చైర్మన్ జైపాల్, కార్పొరేటర్ రఘుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడుస్తున్నందున ప్రజల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా మనమందరం పనిచేయాలని ఎండాకాలంలో ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం స్థాపించడం సంతోషించదగ్గ విషయం మంచి పనులు ఎవరు చేసినా దానికి మనం సహకరించాలని కాంగ్రెస్ వాదులను ప్రజానీకానికి కోరడం జరిగింది. అదేవిధంగా జగదీష్ గౌడ్ జైపాల్, రఘుపతి రెడ్డి ,పెద్దలు అనేకమంది కూడా ప్రసంగించి మనది ప్రజా పాలన కాబట్టి ప్రజల కోసం సంక్షేమ దృష్టి పెట్టుకొని తప్పకుండా ప్రజలకు సాయం చేద్దామని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ముఖ్య కార్యకర్తలు ముందు ఉండాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా బీసీ కులాల బిసి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రజా పాలనలో వేసవి ఎండాకాలం నీటి ఎద్దడి రావచ్చునని కొన్ని కాలనీలో నీళ్లు సరిగా అందడం లేదని పేదల బస్తీలో ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందించాలని అన్ని సంక్షేమ పథకాలు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని విద్య వైద్యంలో కూడా దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలు సెలవుల్లో ఆడపిల్లలకు ఇబ్బంది కాకుండా బాత్రూంలు కట్టించడం మిగతా అన్ని కార్యక్రమాలు చేసి ప్రజల మన్నన పొందాలని పేదలకు వైద్య సహాయం అందించాలని కాంగ్రెస్ పార్టీకి విన్నవిస్తూ ప్రజలు కూడా ముందుండి తమ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారుల రాజకీయ నాయకుల దృష్టికి తీసుకొని రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు మహిళా అధ్యక్షురాలు మహిళలు యువకులు బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ యజమాని కుషన్ రెడ్డి, బేరి చంద్రశేఖర్ యాదవ్, బిఎస్ఎన్ కిషోర్ యాదవ్, వాసు ప్రభాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రవీందర్ అనేకమంది కాంగ్రెస్ నాయకులు ప్రజానీకం పాల్గొని చెలివేంద్రం ప్రారంభోత్సవం ను విజయవంతం చేయడం జరిగింది ఇందులో పాల్గొన్న నాయకులకు ముఖ్య కార్యకర్తలకు అందరికీ ముద్దంగుల తిరుపతి శాలువాలతో సన్మానం చేసి చలివేంద్రం ప్రారంభించడం జరిగింది.

# నందిపాడు గ్రామంలో ఘనంగా జరిగిన



- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం.

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)

సోమవారం వ్యవసాయ కళాశాల ఆశ్వరావుపేట అసోసియేట్ డీన్ డా జె. హేమంత కుమార్ ఆధ్వర్యంలో నందిపాడు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విభాగంలో ప్రొఫెసర్ మరియు హెడ్ ఐ. వి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి వలన సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలను వేసుకోవడం లాభాలను పొందవచ్చని అన్నారు. అలాగే ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటల సాగులో రైతులకు గల సందేహాలను నివృతి చేశారు. అనంతరం శ్రీమతి. స్రవంతి మాట్లాడుతూ సేంద్రియ పద్ధతులను పాటించి, యూరియా ను తక్కువగా వాడడం వలన కలిగే లాభాలను, విరివిగా వాడటం వలన కలిగే నేల మరియు నీటి కాలుష్యాన్ని, వాతావరణ మార్పు

ప్రభావాన్ని గురించి వివరించారు. శాస్త్రవేత్తలు విశ్వవిద్యాలయం ప్రతిపాదించిన ఆరు అంశాలను గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కే. దుర్గ, వ్యవసాయ విస్తరణ అధికారీ శ్రీ. రవీందర్, పంచాయతీ సెక్రెటరీ అలివేలు, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ బాబ్జీ, వ్యవసాయ కళాశాల విద్యార్థులు మరియు రైతులు పాల్గొని విజయవంతం చేశారు.



# ప్రజా పాలనా -ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 వైరా (అక్షరం న్యూస్)
ప్రజా పాలనా -ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఖానాపురం-రైతువేదిక నందు రైతు వారోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కమీషనర్ అఫ్ అగ్రికల్చర్ ఆఫీస్( సిడిఏ) ప్రోగ్రాం అబ్జర్వర్ శివానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమం నందు రైతులు నేల ఆరోగ్యాన్ని, నేల సమగ్రతను కాపాడాల్సిన అవసరం ప్రతి రైతు పాటించవలసిందిగా కోరారు, సేంద్రియ వ్యవసాయం చేసి నేల ఆరోగ్యాన్ని రైతుల ఆరోగ్యం కూడా కాపాడుకోవాల్సిందిగా రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి నేల ఆరోగ్యం కాపాడవలసిందిగా కోరారు. అదే విధంగా ప్రభుత్వం ప్రతిపాదించిన వరి సన్న రకాలను వివరించారు .వరుసగా 1)ఎమీ, 2)జై శ్రీ రామ్ ,3)దీూ 5204,4)ఔ+ా-445)ఔ+ా-962,6)జీ+ా-17987)=చీ=-15048 ఈ వరి రకాలను చెప్పారు. అదే విధంగా మట్టి పరీక్ష కొరకు నమూనా తీసే విధానాన్ని క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహనా కల్పించారు. రైతులు ఎవరు కూడా వరి కొయ్యలను కాల్చవద్దని నేలలో కలియదున్ని నేల కర్బనా శాతాన్ని పెంచి నేల సారవంతంగా తయారు చేయాలనీ చెప్పారు.అదే విధంగా నానో యూరియా, నానో డి ఏ పి యొక్క ఉపయోగాలు రైతులకు తెలియజేయడం జరిగింది. రైతులకు భూసారా పరీక్ష ఫలితాల కార్డు లను ఆయా రైతులకు అందించారు
. ఈ కార్యక్రమం నందు జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య,, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్, కే వి కే కో ఆర్డినేటర్ పావని, వైరా ఎడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ , వైరా మండల వ్యవసాయ అధికారి - మంజు ఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి సపవట్ సైదులు గన్నవరం, ఖానాపురం సర్పంచ్ లు కారుమంచి ఏసు,భూక్యా బాలాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు షైక్ మౌలాలి, తోటకూర నాగేశ్వరావు, రైతులు శీలం నాగి రెడ్డి, గూడూరు రామశేషి రెడ్డి, యన్నం వెంకట కోటి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**•సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 వైరా ( అక్షరం న్యూస్)
గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని కేజీ సిరిపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఆఫీస్ నందు గ్రేస్ జనరల్ హాస్పిటల్ తనికెళ్లవారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి ముందుగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషికి సంపద కన్నా ఆరోగ్యం ఎంతో ముఖ్యమని అన్నారు.గ్రేస్ జనరల్ హాస్పిటల్ తనికెళ్లవారు గ్రామీణ ప్రజల ఆరోగ్యం పట్ల దృష్టి సారించిందని తెలిపారు.ఈ శిబిరానికి 170 మంది హాజరు కాగా గ్రేస్ హాస్పిటల్ సిబ్బంది షుగర్,బీపీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి కంటి డాక్టర్ ద్వారా ఉచితంగా కళ్ళ పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు వైద్య పరీక్షలు చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు.గ్రేస్ హాస్పిటల్ వారు గ్రామీణ ప్రాంతాల్లో నిపుణులైన వైద్యులను నియమించి ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు నరసింహారావు,ప్రశాంత్, ప్రోగ్రాం మేనేజర్ అరుణ్ సందీప్,కన్వీనర్ మోదుగు వినోద్ కుమార్, హాస్పటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్

**•ఎస్. కె. ఫతే మహమ్మద్**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)
కామేపల్లి మండలం నవతెలంగాణ రిపోర్టర్ గోపి మామగారైన రామకృష్ణాపురం కు చెందిన జర్పుల ఖీమ్యా నాయక్ సోమవారం నాడు వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె ఫతే, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, తోటకూరి శివయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హనుమంతరావు ఖీమ్యా నాయక్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఇంటి యజమాని కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీను,కృష్ణమూర్తి అజ్మీర పాప్యానాయక్, సాధనాల కోటయ్య, సర్వయ్య, అజ్మీర మంగీలాల్ కొర్ర వినోద్ కుమార్, భూక్య సురేష్, అజ్మీర పెద్దమంగీలాల్,స్థానిక మండల విలేకరులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంగళగూడెంలో మంత్రి పొంగులేటి 'ప్రజా దర్బార్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4( అక్షరం న్యూస్)
?ఖమ్మం : పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు (మంగళవారం) మంగళగూడెంలో 'ప్రజా దర్బార్' నిర్వహించనున్నారు.వేదిక : సీతారామ చంద్రస్వామి దేవాలయ కళ్యాణ మండపం, మంగళగూడెం.సమయం : మధ్యాహ్నం 03:30 గంటలకు.గ్రామాలు : మంగళగూడెం, పొలిశెట్టిగూడెం, కామంచికల్, పడమటితండా, దారేడు, తీర్థాల, పోలేపల్లి (పార్ట్), గోళ్ళపాడు, పల్లెగూడెం.?ఈ సదస్సులో భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్ల దరఖాస్తులను మంత్రి స్వయంగా స్వీకరిస్తారు. జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు వేదికపైనే ఉండి సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు.

## గోదావరిఖనిలో బీజేపీ విజయోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: మూడు రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన అఖండ విజయాన్ని పురస్కరించుకుని సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నాయి. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, కాషాయం దేశ గౌరవానికి ప్రతీకగా, కమలం దేశ ప్రతిష్టగా నిలుస్తోందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ రక్షణతో పాటు ప్రజల సంక్షేమం సాధ్యమవుతోందని పేర్కొన్నారు. ఈ విజయాన్ని ప్రజల విశ్వాసానికి ప్రతీకగా భావిస్తున్నామని, అభివృద్ధి--సంక్షేమ లక్ష్యాలతో ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, సులువ లక్ష్మీనారాయణ, తడగొండ నరసయ్య, మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య, బోడకుంట సుభాష్, పాకాల నరసింహారెడ్డి, పంగ రవి, బియ్యాల మహేందర్, అందే రాజ్‌కుమార్ చారి, పెండెం సత్యనారాయణ, గోగుల రమేష్, పరకాల మురళి గౌడ్, రేగొండ సంతోష్, జనగామ సాగర్, అమ్మ రాజు, కందుల సంతోష్, వీరబోయిన శ్రీనివాస్, తిప్పని స్వామి, తిప్పని సురేష్, రాజు, జక్కుల ప్రవీణ్, పల్లాపు సంపూర్ణ, ఏల్తూరి సరిత-రాజయ్య, హనుమాన్ల వెంకటేష్, మీస వికాస్, సిలారపు కళ్యాణ్, విజయ్ గౌడ్, జక్కుల పద్మ, ఏల్చూరి గౌరీశంకర్, సింగారం శ్రీకాంత్, అంకరి భరత్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో జోరుగా రైతు వారోత్సవాలు

**•ఎమ్మెల్యే కూనంనేనితో పాటుగా పాల్గొన్న**
**•టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)
కొత్తగూడెం / ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొత్తగూడెంలోని
రైతు వేదికలో సోమవారం రైతు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం రెవెన్యూ గ్రామానికి ఒక సాయిల్ వాలెంటర్లను నియమించిందని వీరి ద్వారా గ్రామంలోని రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి తద్వారా వచ్చిన భూసార పరీక్ష కార్డు ద్వారా పోషక లోపాలను గుర్తించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ముఖ్యంగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ మరియు జీవన ఎరువుల వైపు రైతులు ఆలోచించాలని, సహజసిద్ధమైన వ్యవసాయం ద్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని చెప్పారు. సరైన పద్ధతిలో సరైన మోతాదులో సరైన సమయంలో ఎరువులు యాజమాన్యం పాటిస్తే చాలావరకు తెగుళ్లు మరియు పురుగుల బెడద ఉండదని వివరించారు. రైతు సోదరులందరూ ఎరువుల నియంత్రణ పాటిస్తూ ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని, ఇది మానవాళి మనుగడకు ఎంతో అవసరమని చెప్పారు. అవసరానికి మించి ఒకే విడతలో ఎరువుల వాడకము చేయకూడదని, విడతల వారీగా వాడడం వల్ల మొక్కలు సమతుల్యంగా పెరుగుతాయని తెలిపారు.రైతులందరూ సమగ్ర ఎరువుల యాజమాన్యం, పోషకాల సమతుల్యత, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి సరైన యాజమాన్యం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, మాజీ సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, విద్యానగర్ ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి మరియు వివిధ శాఖలఅధికారులు,సైంటిస్టులు ,ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ బండి కుమార్‌కు దక్కిన అరుదైన గౌరవం

**•నంది అవార్డు ప్రదానం చేసిన**
**•మొగిలిడఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 4 (అక్షరం న్యూస్)
ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డు దక్కింది. హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్
హాల్ లో మొగిలిడఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డును అందజేశారు. మాజీ కార్మిక శాఖ మంత్రి, ఎమ్మెల్యే, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, యిమ్మడి సిల్వర్ గ్రూపు చైర్మన్ యిమ్మడి రమేష్, వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు వంశీ రామరాజు, హైదరాబాదు బుక్ పెయిర్ అధ్యక్షులు డాక్టర్ కవి యాకూబ్, హైదరాబాద్ ఇండియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ కుంభం రమేష్, డిప్యూటీ డైరెక్టర్, అనువాద శాఖ, జి.ఏ.డి సెక్రటేరియట్ హైదరాబాద్ వెలుగు నాగార్జున, ప్రముఖ మిమిక్రీ కళాకారులు, దర్శకులు మల్లెం రమేష్, సంగీత సారథి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పుసులూరి శ్రీలత, నవ్వుల రాజు, ఉత్సవ కమిటీ కన్వీనర్ మొగిలి వెంకటేశ్వర్లు, ప్రముఖ భక్తిగీతాల గాయకులు నాగసాయి చేతుల మీదుగా ఆయనకు ఈ నంది అవార్డును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను గుర్తించి ఈ నంది అవార్డు ప్రదానం చేసినందుకు మొగిలిడఎన్ఎస్
ఎంటర్టైన్మెంట్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609